# ప్రజాపక్షం జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

మంగళవారం 06 | జనవరి, 2026 | పేజీలు :08


## త్వరితగతిన ప్రజావాణి వినతుల పరిష్కారం



వివరాలు మెయిన్‌లో...

## సిపిఐ శత జయంతి ముగింపు సభ వాల్ పోస్టర్ల విడుదల

### సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు పంజాల రమేష్




**ప్రజాపక్షం /నర్సంపేట :** సిపిఐ శత జయంతి ముగింపు బహిరంగ సభ జనవరి 18న లక్షలాదిగా తరలిరావాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్ పిలుపునిచ్చారు. నర్సంపేట సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో తెలుగు తల్లి విగ్రహం దగ్గర ఖమ్మంలో జరుగు సిపిఐ శత జయంతి ఉత్సవాల ముగింపు సభ వాల్ పోస్టర్లు లను సోమవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా పంజాల రమేష్ మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ భారతదేశంలో పుట్టి వంద సంవత్సరాలు ముగించుకొని 101 సంవత్సరంలో అడుగుపెట్టిన సందర్భంగా ఖమ్మంలో 100 సంవత్సరాల ముగింపు సభను నిర్వహించడం జరుగుతుందని ఈ సభలో 45 దేశాల ప్రతినిధులు భారతదేశ వ్యాప్తంగా ఉన్న కమ్యూనిస్టు పార్టీ లా నాయకులు లక్షలాదిమంది ప్రజలు పాల్గొనే బహిరంగ సభ నర్సంపేట ప్రాంతం నుండి వేలాదిగా తరలిరావాలని భారతదేశ వ్యాప్తంగా 100 సంవత్సరాలుగా దేశంలో ఉన్న ప్రజల సమస్యలపై అనేక పోరాటాలు చేసి ప్రజలకు అనేక చట్టాలు తెచ్చి పెట్టిన పార్టీగా దున్నేవాడికే భూమి కావాలని కార్మికుల కు హక్కులు కావాలని రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని పేదలకు ఇల్లు ఇండ్ల స్థలాలు కావాలని పోరాడిన పార్టీ సిపిఐ అని అన్నారు. దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్పొరేటు సంస్థలకు దేశ సంపదను దోచిపెడుతూ ప్రజల దగ్గర పన్నుల రూపంలో దోపిడీకి పాల్పడుతుందని ప్రజా సమస్యలు పట్టించుకోకుండా ప్రజలని మత ఉన్మాదం వైపు మళ్లిస్తూ వారి అధికార దాహాన్ని తీర్చుకుంటున్నారని ఇప్పటికైనా అలాంటి విధానాలను విడనాడి ప్రజల సమస్యలను పరిష్కరించాలని లేకుంటే రానున్న రోజుల్లో ప్రజలు బిజెపి ప్రభుత్వాన్ని గద్దతించుతారని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు సిపిఐ నర్సంపేట మండల కార్యదర్శి అయితా యాకయ్య, మియాపురం గోవర్ధన్, పాలక కవిత, బానోతు వీరు నాయక్ , గడ్డం పిట్టల సతీష్, గడ్డం యాకయ్య, గడ్డం నాగరాజు, శ్రీకళ తదితరులు పాల్గొన్నారు.

## రీవెన్స్ దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్



**ప్రజాపక్షం/మహబూబాబాద్:** రీవెన్స్ దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ అధికారులను అదేశించారు. జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో (రెవెన్యూ) కె.అనిల్ కుమార్ , అన్ని విభాగాల అధికారులతో కలిసి కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో సోమవారం ప్రజా వాణి కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వివిధ సమస్యల పరిష్కారం నిమిత్తం ప్రజలు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని, సంబంధిత అధికారులకు సూచించారు. మొత్తం ( 72 ) దరఖాస్తులు వచ్చాయని అందులో అందులో రెవిన్యూ శాఖ 35, మున్సిపాలిటీ 13, పంచాయతీ రాజ్ శాఖ 05, జిల్లా అభివృద్ధి సంస్థ 05, గృహ నిర్మాణ శాఖ 03, గిరిజన సంక్షేమ శాఖ 02 చొప్పున వివిధ శాఖలకు దరఖాస్తులు వచ్చాయి. మహబూబాబాద్ మండలం కంబాలపల్లి గ్రామానికి చెందిన పర్వతపోజు సుమలత తాను క్రాఫ్ట్ కోర్సు పూర్తి చేసి ఖాళీగా ఉంటున్నానని తనకు కంబాలపల్లి పాటశాలలో ఖాళీగా ఉన్న క్రాఫ్ట్ టీచర్ ఉద్యోగం ఇప్పించాలని కోరారు. మహబూబాబాద్ పట్టణంలోని జగ్జీవన్ రాం నగర్ కాలనీ కి చెందిన అనంతుల కళ్యాణి మొదటి జాబితాలో తన పేరు మీద ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయినదని అట్టి మంజూరు అయినటువంటి ఇందిరమ్మ ఇల్లు ను ఇప్పించాలని కోరారు. సీరోలు మండలం కాంపెల్లి గ్రామానికి చెందిన బానోత్ ప్రవీణ్ తనకు గత సంవత్సరం గిఫ్ట్ డీడ్ క్రింద భూమి రిజిస్ట్రేషన్ అయిందని అట్టి భూమి యొక్క పాసు పుస్తకాలని ఇప్పించాలని కోరారు.గూడూరు మండలం నాయకపల్లి గ్రామానికి చెందిన కోడి స్రావంతి తనకు వికలాంగుల సర్టిఫికేట్ వచ్చి 3 సంవత్సరాలు అవుతున్నప్పటికీ ఇంతవరకు వికలాంగుల పెన్షన్ పొందట్లేదని అట్టి వికలాంగుల పెన్షన్ ఇప్పించాలని కోరారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డీఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ జి.మధుసూదన రాజు, జడ్పీ సీఈవో పురుషోత్తం, జిల్లా పశువైద్య అధికారి డాక్టర్ కిరణ్ కుమార్, ఏడి ఎస్ఎల్ఆర్ నరసింహ మూర్తి, జిల్లా ఉద్యానవన అధికారి జి. మరియన్నా, డిపిఓ హరిప్రసాద్, ఎస్సీ,బిసి, ఎస్టీ, మైనార్టీ అధికారులు శ్రీనివాస్, దేశీ రామ్ నాయక్, పరిశ్రమల అధికారి శ్రీమన్నారాయణ, సివిల్ సప్లై డిస్ట్రిక్ట్ మేనేజర్ కృష్ణవేణి, సిపిఓ శ్రీనివాస్, హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ హన్మనాయక్, వెల్ఫేర్ అధికారిని సబిత, సివిల్ సప్లై అధికారి రమేష్, ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ రజిత, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయ, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, పర్యవేక్షకులు మదన్ గోపాల్, రాజేష్, అన్ని విభాగాల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## గవర్నర్ ను కలిసిన ట్రాన్స్ జెండర్ కమ్యూనిటీ ప్రతినిధులు



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** హైదరాబాద్ లోక్ భవన్‌లో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను ట్రాన్స్ జెండర్ కమ్యూనిటీ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి, ఎడ్ల బండి, శాల్వా, బొకేతో ఘనంగా సన్మానించి తమ సమస్యలు, హక్కులు, సంక్షేమ పథకాల అమలుపై వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమానికి ట్రాన్స్ జెండర్ కమ్యూనిటీ రాష్ట్ర అధ్యక్షురాలు ఓరుగంటి లైలా, రాష్ట్ర సలహాదారు ఇ.వి. శ్రీనివాస్ రావు నేతృత్వం వహించారు.ఈ సందర్భంగా ట్రాన్స్ జెండర్ కమ్యూనిటీ ఎదుర్కొంటున్న సామాజిక ముద్ర, ఉపాధి అవకాశాల కొరత, కేంద్ర ప్రభుత్వ సహాయాల అమలు వంటి అంశాలను గవర్నర్ దృష్టికి తీసుకువచ్చారు. సమాజంలో ట్రాన్స్ జెండర్ వ్యక్తులకు గౌరవం, భద్రత, సమాన అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వ జోక్యం ఎంతో అవసరమని ప్రతినిధులు అభిప్రాయపడ్డారు.ప్రధానంగా 2014 సుప్రీం కోర్టు తీర్పును అమలు చేసి ట్రాన్స్జెండర్ కమ్యూనిటీకి రిజర్వేషన్లు కల్పించడం,కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రత్యేక రిజర్వేషన్ విధానాలను పూర్తిస్థాయిలో అమలు చేయించడం,కేంద్రం కేటాయించిన ట్రాన్స్జెండర్ సంక్షేమ నిధులను సమర్థవంతంగా వినియోగించడం,రాష్ట్రవ్యాప్తంగా సివిల్ సపోర్ట్ సెంటర్లు, నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రాలు, షెల్టర్ హోమ్స్ ఏర్పాటు చేయడం,ఆర్థికంగా వెనుకబడిన ట్రాన్స్జెండర్ వ్యక్తులకు నెలసరి పెన్షన్, హౌసింగ్ సహాయం అందించడం,ట్రాన్స్ జెండర్ వ్యక్తులకు లేబర్ కార్డులు జారీ చేసి ఉపాధి ప్రయోజనాలు అందుబాటులోకి తేవడం చేయాలన్నారు.అదేవిధంగా, ఇటీవల ముఖ్యమంత్రి చొరవతో ట్రాన్స్ జెండర్ కమ్యూనిటీ సభ్యులకు పోలీస్ శాఖలో, హైదరాబాదు మెట్రోలో సెక్యూరిటీ, వాలంటీర్ పోస్టుల్లో నియామకాలు కల్పించినందుకు ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ చర్య ట్రాన్స్ జెండర్ కమ్యూనిటీకి ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు, గౌరవప్రదమైన జీవనానికి దారి తీస్తోందని వారు పేర్కొన్నారు.ఈ వినతులను సానుకూలంగా స్వీకరించిన గవర్నర్ గారు, ట్రాన్స్ జెండర్ కమ్యూనిటీ సంక్షేమానికి అవసరమైన చర్యలపై రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లేలా తగిన మార్గదర్శకత్వం చేస్తామని హామీ ఇచ్చినట్లు ప్రతినిధులు తెలిపారు.ఈ కార్యక్రమంలోట్రాన్స్ జెండర్ కమ్యూనిటీ ప్రతినిధులు ఓ.స్నేహ, జే.పూర్ణిమ రెడ్డి, వి.రింషా తదితరులు పాల్గొన్నారు.

## వెనిజులా అధ్యక్షుడు మధురోని జైల్లో పెట్టడం అమెరికా ప్రపంచ నియంతగా మారడమే

### సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు, ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి




**ప్రజాపక్షం/మహబూబాబాద్:** వెనిజులా అధ్యక్షుడు మధురో ని డ్రగ్స్‌రవాణా, ఉగ్రవాద చర్యల కింద జైల్లో బంధించడం అమెరికా ప్రపంచ నియంతగా మారడమేనని, పలు దేశాల చమురు నిల్వలు కొల్లగొట్టడానికి చేసే ప్రయత్నాలకు నిదర్శనమని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. కురవి మండల కేంద్రం పార్టీ కార్యాలయంలో సిపిఐ వందేళ్ల ఉత్సవాల గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెనిజులా సార్వభౌమత్వాన్ని మంట కలిపి అమెరికా ప్రపంచ పోలీస్ గా పలు దేశాలపై ఏకపక్షంగా దాడులు నిర్వహిస్తూ అక్కడ ఉన్న సహజ వనరులు కొల్లగొట్టే విధంగా ప్రపంచాన్ని భయభ్రాంతులకు గురిచేస్తున్న ఇలాంటి చర్యలను తీవ్రంగా ఖండించాలన్నారు. ఈనెల 18న ఖమ్మం పట్టణంలో సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నందున పెద్ద సంఖ్యలో ప్రజలు పార్టీలకతీతంగా హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తురక రమేష్ , మండల సహాయ కార్యదర్శి బుర్ర సమ్మయ్య, నాయకులు బుడమ వెంకన్న, కన్నే , సాయి కుమార్, నిలుగొండ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడమే లక్ష్యం

**నడికూడ ప్రజాపక్షం :** ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడమే లక్ష్యంగా చేసుకొని స్ప్రింగ్ వెల్ఫేర్ సొసైటీని రిటైర్డ్ హనుమకొండ జిల్లా కమ్యూనిటీ మొబిలైజ్ ఆఫీసర్ బోయినపల్లి రాధా ఏర్పాటు చేశారు.స్ప్రింగ్ వెల్ఫేర్ సొసైటీని ఏర్పాటు చేసిన సందర్భంగా హనుమకొండ జిల్లాలోని 14 మండలాలలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఎక్కువ విద్యార్థులు ఉన్న పాఠశాలలను ఎంపిక చేసుకుని ఆ పాఠశాలలో అవసరమున్న వస్తువులను బహుకరించారు. ఈ క్రమంలో నడికూడ మండలంలోని చర్లపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలను మండలంలోనే అత్యధిక విద్యార్థులు ఉన్న పాఠశాలగా గుర్తించి పాఠశాలకు అవసరమైన సుమారు 15వేల రూపాయల సౌండ్ సిస్టం ను హన్మకొండ జిల్లా మాజీ విద్యాశాఖ అధికారి కంకట నారాయణరెడ్డి, అసిస్టెంట్ కలెక్టర్ స్ప్రింగ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షురాలు రాధా చేతుల మీదుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ కు అందజేశారు.

## గ్రామ అభివృద్ధికి మొదటి అడుగు

**నడికూడ/ప్రజాపక్షం:** హనుమకొండ జిల్లా నడికూడ మండల కేంద్రంలో మంచినీటి బావి ప్రాంతాన్ని, ఎనిమిదో వార్డ్ లో పైప్ లైన్ లీకేజ్ సరి చేయడం,స్మశాన వాటికలో గల పిచ్చి చెట్లను తొలగించిన నడికూడ గ్రామ సర్పంచ్ కుడ్ల మలహల్ రావు.అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలకు అభివృద్ధి కోసం నేను మాట ఇచ్చినట్లుగా గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకపోతానని చెప్పిన విధంగా మాట ఇచ్చుడే..అభివృద్ధి చేసుడే.సర్పంచ్ వెంట తాళ్ళ నవీన్,సది,నీరటి రాములు, యుగేందర్,దేవేందర్ పాల్గొన్నారు.

## జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాలు

**ప్రజాపక్షం/జనగామ:** ద్విచక్ర వాహనదారులు ఎల్లప్పుడు హెల్మెట్ ధరించాలని ఏఎంవిఐలు మహేష్, శ్వేతలు అన్నారు. జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాలలో భాగంగా రవాణాశాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ధరించడంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు వాహనం నడిపేటప్పుడు తప్పని సరిగా హెల్మెట్‌ను ధరించాలని, అతివేగం ప్రమాదకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో రవాణాశాఖ సిబ్బంది, పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలి

**ప్రజాపక్షం/ జఫర్‌గఢ్:** విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని లయన్స్ క్లబ్ ఎంజెఎఫ్ మధుసూదన్, ట్రెజరర్ కోతి అశోక్, జఫర్‌గఢ్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు మామిడాల పూర్ణచందర్‌లు అన్నారు.మండల కేంద్రంలోని సాగరం క్రాస్‌రోడులోని కస్తూర్బా విద్యారణ్య బాలికల విద్యాలయంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ బుక్స్ పంపిణీ చేసారు. సెక్రటరీ అంచూరి , లైన్స్ క్లబ్ ప్రతినిధులు ,శివప్రసాద్, సంతోష్ కుమార్, శ్రావణ్, రాజిరెడ్డి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సర్పంచులు సేవాభావంతో రాణించాలి



**ప్రజాపక్షం/కాజీపేట :** కక్షలు కార్పణ్యాలకు తావివ్వకుండా గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన వాల్మీకి కులస్తుల ప్రజా ప్రతినిధులు సేవాభావంతో పనిచేసి రాణించాలని వాల్మీకి సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు భోగి కృష్ణమూర్తి పిలుపునిచ్చారు. ఉమ్మడి వరంగల్ జిల్లా వాల్మీకి బోయ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కాజీపేట మండలం మడికొండలో నిర్వహించిన ప్రజా ప్రతినిధుల సన్మాన ఉత్సవ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. గ్రామ పంచాయతీ సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డు సభ్యులకు 'విక్టరీస్ ఫెలిసిటేషన్' నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ఐక్య వాల్మీకి బోయ పోరాట కమిటీ మాజీ రాష్ట్ర అధ్యక్షులు భోగి కృష్ణమూర్తి, ఎలక్ట్రిసిటీ డిఈ ఆవుల వెంకటయ్య, ప్రముఖ సాఫ్ట్వేర్ ఇంజనీర్ భోగి మహేందర్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు ఉమ్మడి వరంగల్ జిల్లా వాల్మీకి బోయ పోరాట కమిటీ జిల్లా అధ్యక్షుడు నిగ్గుల వెంకట ప్రసాద్ అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో సర్పంచ్ పదవి కీలకమని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం రానున్న రోజుల్లో గ్రామ పంచాయతీలకు పెద్దపీట వేస్తుందని,సర్పంచులు,ఉప సర్పంచులు,వార్డు సభ్యులు ప్రజలకు మంచి సేవలు అందించాలని వారు కోరారు. వాల్మీకి ప్రజాప్రతినిధులతో పాటు, వాల్మీకి కులస్తులు వాల్మీకి నాయకులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దౌర్జన్యం చేస్తున్న మహిళపై చర్యలు

### గ్రీవెన్స్‌లో కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన బాధితులు



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** తమపై దౌర్జన్యం చేస్తున్న మహిళపై చర్యలు తీసుకోవాలని హనుమకొండ గుండ్ల సింగారం గ్రామానికి చెందిన బౌతు అన్నపూర్ణ కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. అన్నపూర్ణ తెలిపిన వివరాల ప్రకారం హనుమకొండ గుండ్ల సింగారం సర్వే నెంబర్ 175 లోని ప్లాట్ నెంబర్ 22ను తమ 2017లో కటకం కవిత దగ్గర కొనుగోలు చేసి దానిలో ఇల్లు నిర్మించుకున్నామని దాని పక్కనే ఉన్న ఫ్లాట్ నెంబర్ 26 ఖాళీగా ఉండేది దానిని ధార సీత కొనుగోలు చేసి అప్పటి నుండి తన కొనుగోలు చేసిన స్థలంలోని కొంత భాగం తమ ఇంటి లోపల ఉంది అని దౌర్జన్యం చేస్తూ గొడవకు దిగుతుందని ఆరోపించారు. ఇదే విషయమై గతంలో తహసిల్దార్ కు ఫిర్యాదు చేయగా వారు వచ్చి సర్వే చేసి హద్దులు నిర్ణయించారని కానీ హద్దులు కరెక్ట్ కాదు అని మళ్లీ తమ పహారి గోడను కూలగొట్టి తమ ఇంటి లోపల పిల్లర్ వేసిందని అన్నారు. తాము భయభ్రాంతులకు గురైదయల్ 100కు కాల్ చేయగా పోలీసులు వచ్చి సర్ది చెప్పే ప్రయత్నం చేసిన వినకుండా తమపై బెదిరింపులకు దిగుతుందని అన్నారు. ఇప్పటికైనా పూర్తిస్థాయిలో విచారణ చేసి తమను భయభ్రాంతులకు గురి చేస్తున్న మహిళపై తగు చర్యలు తీసుకోవాలని వారు కలెక్టర్ ను కోరారు.

# సైకాలజిస్టుల అధ్యక్ష ఎన్నిక, డైరీ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** నూతన సంవత్సరం సందర్భంగా సైకాలజిస్టుల డైరీ ఆవిష్కరణ, కార్యవర్గ ఎన్నికలు హన్మకొండ కలెక్టరేట్ సమీపంలోని కార్యాలయంలో జరిగాయి. ఈ కార్యక్రమానికి తెలంగాణ సైకాలజీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మోతుకూరి రామచందర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వారి ఆధ్వర్యంలో కార్యవర్గం ఎన్నికలు, డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది.ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా అధ్యక్షురాలుగా శ్రీవిద్యను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.జనరల్ సెక్రటరీగా విక్రమ్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శివుడు, జాయింట్ సెక్రెటరీగా కళ్యాణి ఎన్నుకోగా స్టేట్ వైస్ ప్రెసిడెంట్ మురళీధర్, సభ్యులు శ్రీలత, జగన్మోహన్, దీపిక, అడ్వకేట్ దయాకర్ తదితర సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీవిద్య మాట్లాడుతూ నేటి సమాజంలో యువతకి మానసిక సమస్యలపై ప్రథమ చికిత్సల కౌన్సిలింగ్ ఉపయోగపడుతుందని, నూతన ఆవిష్కారాలు, కృత్రిమ మేధ (ఏఐ) నేటి యువత ఎన్నో రకాలైన మానసిక ఒత్తిళ్లకు లోనవుతున్నారని, సమస్య నుండి బయటపడాలంటే సైకాలజిస్టులో సేవలు ఉపయోగించుకోవాలని అన్నారు. ప్రజలలో అవగాహన తప్పక పెరగాలని తెలిపారు. కొత్తగా సెంట్రల్ గవర్నమెంట్ వివాహానికి ముందు కౌన్సిలింగ్ ( ప్రీ మ్యారిటల్ కౌన్సెలింగ్)అనే పద్ధతిని ముమ్ముందు తీసుకురాబోతుందని, కౌన్సిలర్ నియమించే ప్రక్రియ చేపట్టి సాధారణ ప్రజలకు కౌన్సిలింగ్ సేవలు అందుబాటులో ఉంచాలని ప్రస్తావించారు. మానసిక ఆరోగ్యమే ఆరోగ్యకరమైన జీవితానికి నాంది అని తెలిపారు.

# శాస్త్రీయ విద్యకు ప్రగతిశీల ఉద్యమాలు

**ప్రజాపక్షం/హనుమకొండ :** శాస్త్రీయ విద్యకై ప్రగతిశీల ఉద్యమాలు నిర్వహించాలని పీడీఎస్ యూ నాయకులు పిలుపునిచ్చారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పిడిఎస్ యూ) తెలంగాణ రాష్ట్ర 23వ రాష్ట్ర మహాసభల సందర్భంగా సోమవారం హనుమకొండ ఏకశిలా పార్క్ నుండి కాకతీయ యూనివర్సిటీ ఆర్ట్స్, సైన్స్ కాలేజ్ గ్రౌండ్ వరకు విద్యార్థులు భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం పి.డి.ఎస్.యూ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.వి.శ్రీకాంత్ అధ్యక్షతన జరిగిన బహిరంగ సభకు ముఖ్య వక్తలుగా పీడీఎస్‌యూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు పి.ప్రసాద్,సాధినేని వెంకటేశ్వరరావు, ప్రగతిశీల మహిళ సంఘం జాతీయ నాయకులు వి.సంధ్య హాజరై మాట్లాడుతూ పీడీఎస్‌యూ అర్థం శతాబ్దం పై గా తెలుగు రాష్ట్రాల్లో విద్యార్థుల గొంతుగా సమరశీల పోరాటాలను నిర్వహిస్తూ విద్యార్థుల హక్కుల కోసం పనిచేస్తున్నదని అన్నారు. జార్జిరెడ్డి ప్రేరణతో ఆవిర్భవించిన పీడీఎస్‌యూ ఐదు దశాబ్దాల కాలంగా దేశంలో శాస్త్రీయమైన, సమానమైన విద్యా విధానం కోసం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ మహోజ్వలమైన చరిత్రను నిర్మించిందన్నారు. నేడు దేశంలో ప్రజాస్వామ్యం తీవ్రమైన సంక్షోభ దశలో ఉన్నదనీ, బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిజం రోజురోజుకు తీవ్రమైపోతున్నదని, అదే విధంగా దేశ పౌరుల భవిష్యత్తు కూడా చాలా ఆందోళనకరంగా మారిపోతుందనీ అన్నారు. మానవ సంబంధాలన్నీ కూలిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగానికి విఘాతం కలిగించే విధానాలకు పాలక ప్రభుత్వాలు పాల్పడుతున్నాయని అన్నారు. సమానమైన,నాణ్యమైన విద్యను అందించడంలో ప్రభుత్వాలు విఫలం చెందుతున్నాయని ఆరోపించారు. నిత్యం స్వదేశీ జపం చేసే భాజపా విద్యను వ్యాపార సరుకుగా మారుస్తూ విదేశీ, ప్రైవేటు యూనివర్శిటీలకు విచ్చలవిడిగా అనుమతులు ఇస్తున్నారని దుయ్యబట్టారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు భువనగిరి మధు,జన్నారావు రాజేశ్వర్,డి.శ్రీకాంత్,మంద నవీన్, సంతోష్,రాష్ట్ర సహాయ కార్యదర్శులు ఆర్.గౌతమ్ కుమార్,జి.మస్తాన్, జగజెంపుల తిరుపతి,డి.ప్రణయ్ కుమార్, కే.శ్రీనివాస్, మామిడాల ప్రవీణ్, కోశాధికారి కె. రానా ప్రతాప్, ఉమ్మడి వరంగల్ జిల్లా పూర్వ అధ్యక్షులు రాచర్ల బాలరాజు, అధ్యక్ష కార్యదర్శులు గుర్రం అజయ్,మర్రి మహేష్, రాష్ట్ర నాయకులు గద్దం గౌతం, రెడ్డి చరణ్,గణేష్, శ్రీనివాస్, పుల్లూరి సింహాద్రి, పోలే పవన్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 11 న ఒసి సింహ గర్జన



**ప్రజాపక్షం/హసన్‌పర్తి:** అగ్ర కుల పేదలు ఎలాంటి అభివృద్ధికి నోచుకోక రిజర్వేషన్లకు దూరంగా, కుటుంబాలను పోషించుకోలేక పడుతున్న ఇబ్బందులను చూసి ఒసి జెఏసి ఆధ్వర్యంలో పోరాటం చేసి కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ బద్ధంగా అందించిన ఈడబ్ల్యూఎస్ 10 శాతం రిజర్వేషన్ల పటిష్ఠ అమలు కోసం జాతీయ స్థాయిలో కమిషన్ ఏర్పాటుచేయాలని ఒసి జెఏసి రాష్ట్ర కార్యదర్శి చకిలం రాజేశ్వర్‌రావు అన్నారు. ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ కాల పరిమితి ఐదేళ్లకు పెంచాలని, విద్య, ఉద్యోగ పోటీ పరీక్షల్లో వయో పరిమితి పెంచాలని, బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేయాలని, ఈడబ్ల్యూఎస్ విద్యార్థులకు టెట్ రాత పరీక్ష అర్హతకు 90 నుంచి 70 మార్కులకు తగ్గించాలని, సంక్షేమ పథకాలన్నీ అగ్ర కుల పేదలకు వర్తింపచేయాలన్నారు. ఈనెల 11న ఆర్ట్స్ కళాశాల మైదానంలో జరిగే భారీ బహిరంగ సభ విజయవంతం చేయాలన్నారు. ఈ సందర్భంగా ఆర్య వైశ్యులు ఇంటింటి ప్రచారం చేస్తూ గోడ పత్రికలను అంటించారు. వాసవి క్లబ్ అధ్యక్షుడు నాగమల్ల మాధవశంకర్, వైశ్య సంఘం అధ్యక్షుడు వెలగందుల భీష్మనాథం, తదితరులు పాల్గొన్నారు.

## పీచరలో అంగడిని ప్రారంభించిన సర్పంచ్

**ప్రజాపక్షం/వేలేరు:** వేలేరు మండలంలోని పీచర గ్రామంలో మహిళా సంఘం భవనం వద్ద సోమవారం గ్రామసర్పంచ్ మరిజె అనిత నర్సింగారావు ఆధ్వర్యంలో నూతనంగా అంగడి(సంత)ను ప్రారంభించారు ఈసందర్భంగా అనిత మాట్లాడుతూ గతఎన్నికల సమయంలో గ్రామస్తులకు గ్రామంలో అంగడి(సంత)ను ప్రారంభిస్తానని ఇచ్చిన హామీమేరకు ప్రతి సోమవారం వివిధరకాల కూరగాయలు దొరుకుతాయని ఈఅవకాశాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.కార్యక్రమంలో మాజీసర్పంచ్ రవిందర్,మాజీఉడ్ పిటిసి కీర్తి వెంకటేశ్వర్లు,మారబోయిన రాజు,శివరాత్రి రవి ఆవుల శ్యాంకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## యువతకు ఆదర్శంగా నిలుస్తున్న రోహిత్‌కు అభినందనలు

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :**నేటి ఉరుకుల పరుగుల జీవితంలో ఒత్తిడి, టెన్షన్‌లతో నిండిన సమాజంలో ప్రజల ముఖాల్లో నవ్వును తీసుకురావాలనే లక్ష్యంతో గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన హనుమకొండకు చెందిన రోహిత్ తన స్నేహితులతో కలిసి టెడ్డీ వేషం ధరించి పిల్లలతో పాటు పెద్దలను కూడా నవ్విస్తూ వినోదాన్ని అందిస్తున్నాడు. ఆదివారాలు ఇతర సెలవు దినాలలో హనుమకొండ పబ్లిక్ గార్డెన్లో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఎటువంటి ప్రతిఫలం ఆలోచించకుండా రోహిత్ చేస్తున్న సేవా కార్యక్రమాన్ని చూసిన ప్రముఖ సామాజిక వేత్త నిమ్మల శ్రీనివాస్ అతనితో మాట్లాడి వివరాలు తెలుసుకొని అతనిని ప్రత్యేకంగా అభినందించారు. ఇలాంటి మంచి కార్యక్రమాలను భవిష్యత్తులో మరింత విస్తృతంగా నిర్వహించేందుకు తాను అన్ని విధాలుగా సహకరిస్తానని హామీ ఇచ్చారు.యువత సామాజిక బాధ్యతను గుర్తించి, నవ్వును ఒక సందేశంగా మార్చే ప్రయత్నాలు మరింత మందికి ప్రేరణగా నిలవాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

## ట్రైనింగ్‌లో చేరిన 31 మంది యువత

**ప్రజాపక్షం/ జనగామ:** జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ప్రత్యేక్య శ్రద్ధతో ఎల్ఎస్సీ సహకారంతో ఉచిత స్కిల్ ట్రైనింగ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన విషయం విధితమే. ఇందులో భాగంగా 31 యువతీ యువకులు సెలెక్ట్ అయ్యారని, హైదరాబాద్‌లోని విద్యానగర్ నేషనల్ స్కిల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌లో శిక్షణలో చేరడం జరిగిందని కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు శిక్షణ పూర్తయిన తర్వాత పేరు పొందిన కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని యువత వారి జీవితాల్లో స్థిర పడాలని కోరారు.

## చేనేత కార్మికులకు సహజ రంగుల తయారీపై శిక్షణ

**ప్రజాపక్షం/మహాదేవపూర్;**మండలకేంద్రంలోని టస్సర్ కాలనీలో చేనేత కార్మికులకు సోమవారం మాస్టర్ దుద్యాల శంకర్ సహజంగా చెట్ల నుండి రంగులు తయారు చేసే విధానంపై శిక్షణ ఇచ్చారు.అనంతరం కార్మికులకు సర్టిఫికెట్లను అందించారు.ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ చేనేత కార్మికులకు సహజ రంగుల తయారీపై శిక్షణ ఒక ముఖ్యమైన అంశమని అన్నారు.దీని ద్వారా నాణ్యమైన,ప్రకృతి సిద్ధమైన రంగులను ఉపయోగించి తమ ఉత్పత్తుల విలువను పెంచుకోవచ్చని అన్నారు.సహజ రంగులతో నేసిన వస్త్రాలు నాణ్యతతో పాటు పర్యావరణరహితమని,సహజ రంగుల వస్త్రాలకు మార్కెట్‌లో డిమాండ్ ఉంటుందని సహజ రంగులనే వాడాలని అన్నారు.ఈ కర్యాక్రమంలో గొర్రెబాపు,గోరంట్ల శ్రీనివాస్,గొర్రె శంకరయ్య,బిల్ల సదాశివ,గంజి శంకరయ్య,రెడ్డి సదాశివ,గొర్రె హరి శంకర్,రెబ్బ ప్రదీప్,గంజి రాజబాపు,జైన వీరయ్య పాల్గొన్నారు.

## గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి

**ప్రజాపక్షం/మహాదేవపూర్;**గ్రామ సమస్యలు పరిష్కారించడానికి నిరంతరం కృషి చేస్తానని కుదురుపల్లి సర్పంచ్ చల్ల సమ్మిరెడ్డి అన్నారు.సోమవారం మండలంలోని కుదురుపల్లి గ్రామపంచాయితీలో గ్రామ సభ నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రమంలోని సమస్యలు గ్రామ ప్రజలతో అడిగి తెలుసుకున్నారు.గ్రామంలో ఉన్న పలు సమస్యలను సర్పంచ్ దృష్టికి తీసుకురాగా సమస్యలపై తక్షణమే స్పందించి వార్డు సభ్యులు,గ్రామ ప్రజలతో కలిసి సమస్యల పరిశ్కారానికి కృషి చేస్తానని అన్నారు.త్రాగు నీరు,వీధి లైట్లు,పరిశుభ్రత పై ప్రత్యేక దృష్టితోపాటు అర్హులైన ప్రత ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృసి చేస్తానని అన్నారు.గ్రామ సమస్యల పరిశ్కారానికి ప్రజలు సహాకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి చల్లూరి ఇందిర,ఉప సర్పంచ్ అమురాజి యశోద,వార్డు సభ్యులు మారవేని రాజయ్య,మారవేని మౌనిక ,సోయం శశికాంత్,గోగుల మాధవి,తలారి సమ్మయ్య,మాదరి మధు,గోగుల నాగేందర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నూతన పాలకవర్గానికి ఘన సన్మానం



**ప్రజాపక్షం/మహాదేవపూర్;**నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయితీ పాలక వర్గాన్ని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సర్పంచ్ హసీనా మానో అక్బర్ ఖాన్,ఉప సర్పంచ్ తుంగల శ్రీజ సంతోష్ తో పాటు వార్డు సభ్యులను శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ హసీనా బానో మాట్లాడుతూ ఆదరించిన ప్రజలకు రుణపడి ఉంటానని అన్నారు.పాఠశాలకు తన సహాయ సహాకారాలు ఉంటాయని స్పష్టం చేసారు.అనంతరం డిటిఎఫ్ కాలెండర్ ఆవిశ్కరించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గడ్డం స్వామి,అస్రార్ ఖురేషి,నయ్యూమొద్దీన్,మహ్మద్,సమ్మయ్య,తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు ప్రభాకర్ రెడ్బి,పాల్గొన్నారు.

## సిపిఐ శతజయంతి ఉత్సవాల ముగింపు సభ



**ప్రజాపక్షం/మంగపేట/ఏటూరునాగారం:**భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఖమ్మం నగరంలో జనవరి 18న జరిగే లక్షలాదిమంది బహిరంగ సభను విజయవంతం చేయాలని సిపిఐ ములుగు జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జున్ రావు పిలుపునిచ్చారు సోమవారం ఏటూరునాగారం మండల కేంద్రంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆచంట ప్రసాద్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన తోట మల్లికార్జున్ రావు మాట్లాడుతూ, దేశ స్వాతంత్రం కోసం అనేకమంది అమరవీరుల త్యాగాల స్ఫూర్తితో ఏర్పడిన పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని అనేక పోరాటాలు త్యాగాలు నిర్బంధాలు ఎదుర్కొని బ్రిటిష్ వారిని ఈ దేశం నుంచి తరిమి కొట్టిన చరిత్ర ఒక సీపీఐకే ఉందన్నారు. నేటి వరకు పేద ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తూ పేద ప్రజలకు అండగా తెలంగాణ సాయుధ పోరాటంలో లక్షలాది ఎకరాల భూములను పేదలకు పంచిన చరిత్ర సిపిఐ దే అన్నారు. వంద సంవత్సరాలుగా రాజ్యాంగ హక్కుల పరిరక్షణ కోసం పేదలకు కూడుగూడు విద్య వైద్యం అందాలని అనేక పోరాటాలు నిర్వహిస్తూ నేడు అశేష త్యాగాలతో ఖమ్మంలో లక్షలాదిమంది పాల్గొనే బహిరంగ సభ జరుగుతుందని అందులో ప్రపంచ దేశాల నుండి ప్రతినిధులు పాల్గొంటున్నారని ఈ బహిరంగ సభకు ములుగు జిల్లా నుండి అధిక సంఖ్యలో వెళ్లి విజయవంతం కోసం కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకులు బట్టి సంతోష్, రవేందర్, రైతు సంఘం నాయకులు గడ్డం రామకృష్ణ, విద్యార్థి సంఘం నాయకులు కుమ్మరి సాగర్, ఏటూరు నాగారం కార్యదర్శి ఎండి నాసర్, వాజేడు కార్యదర్శి రవి నర్సింగరావు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు పరామర్శ

**ప్రజాపక్షం/మంగపేట:**మండలంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మంత్రి సీతక్క తనయుడు కుంజా సూర్య పర్యటించి సోమవారం పలు బాధిత కుటుంబాలను పరామర్శించి మీ కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది అధైర్య పడవద్దు కంటికి రెప్పలా కాపాడుకుంటా అని మనో ధైర్యం కల్పించారు. రాజుపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సొంతపురి లక్ష్మన్ అమ్మ నారాయణమ్మ ఇటీవల కాలంలో అనారోగ్యంతో బాధ పడుతూ స్వర్గస్థులు అవ్వగా వారి నివాసం వద్ద కు వెళ్లి ఆమె దశదిన కర్మలకు హాజరై ఆమె చిత్ర పటానికి పూల మాల వేసి నివాళ్లు తెలిపి అదే విధంగా మండలంలోని వాగుడ్డు గూడెం (చీపురు దుబ్బా) గ్రామానికి చెందిన ఉపాధ్యాయులు మంకిడి బుచ్చయ్య గత కొంత కాలం నుండి అనారోగ్యంతో బాధ పడుతుండగా వారి ఇంటికెళ్ళి అయన ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని పలు సూచనలు చేసి వారికి ధైర్యం చెప్పి అండగా ఉంటా అని భరోసానిచ్చారు. ఇదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తెల్లం శ్రీను అనారోగ్యంతో స్వర్గస్థులు అవ్వగా వారి దశదిన కర్మలకు హాజరై వారి చిత్ర పటానికి పూలమాల వేసి ప్రగాఢ సానుభూతి తెలిపి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అయ్యోరి యాణయ్య కోడం బాలకృష్ణ శ్రీనివాసరావు, బాడీష ఆదినారాయణ పాల్గొన్నారు.

## మేడారంలో ఆదివాసులకు టెండర్ దుకాణాలు

**ప్రజాపక్షం/మంగపేట:**ములుగు జిల్లాలో తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క సారక్క మహా జాతరలో పలు దుకాణాలు బెల్లం కొబ్బరి కాయలు మద్యం కోళ్ల టెండర్ దుకాణాలు మేడారం జాతరలో పెట్టుకొనుటకు గిరిజన ఆదివాసి అన్ని సంఘాలను పిలిపించి ఆదివాసి సంఘాలలో మూడు నాలుగు గ్రూపులు లేకుండా నిరంతరం గిరిజన ఆదివాసి సమస్యలపై చట్టాలపై హక్కులకై ఆదివాసి అస్తిత్వం కొరకు పోరాడే ఆదివాసి సంఘాలకు ఆదివాసి నాయకులకు ప్రాధాన్యత కల్పించాలని సోమవారం ఏటూరునాగారం ఐటీడీఏ పీవో చిత్ర మీశ్రా ఏపీఓ వసంతరావు కు మన్య సీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ గిరిజన అభ్యుదయ సంఘం నాయకులు మెమోరాండం సమర్పించారు. పిఓ చిత్ర మీశ్రా స్పందించి ఆదివాసి సంఘాలతో మాట్లాడుకున్న తర్వాతనే దుకాణాలకు ప్రొసీడింగ్ జారీ చేయాలని ఎండోమెంట్ అధికారులకు పలు ఆదివాసీ సంఘాల సమస్యలు తెలియజేసి వివరించారు. ఈ కార్యక్రమంలో మన్యసీమ రాష్ట్ర నాయకులు ఈసం యాదయ్య, మన్య సీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ, మంగపేట మండల అధ్యక్షుడు తాటి నాగరాజు, మన్య సీమ జిల్లా నాయకులు తోలేం నరసింహారావు, ఆక తిరుమల్ రావు, గొప్ప చంద్రకాంత్, జబ్బ నరేష్, మన్య సీమ మహిళా సంఘం నాయకులు ఇరుప అరుణ, తోలేం సౌమ్య, గిరిజన అభ్యుదయ సంఘం, అలుగుబెల్లి పూర్ణయ్య, కురుసం కృష్ణమూర్తి పాల్గొన్నారు.

## ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు

### మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి



**ప్రజాపక్షం/భూపాలపల్లి :**కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను చిత్తశుద్ధితో నెరవేర్చాలని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి అన్నారు. భూపాలపల్లి మున్సి పాలిటీ పరిధిలోని 21వ వార్డులో పట్టణ అధ్యక్షుడు కటకం జనార్దన్ అధ్యక్షతన నిర్వహించిన బస్తీబాట కార్యక్రమంలో భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి, వరంగల్ జిల్లా జడ్పీ మాజీ ఛైర్పర్సన్ భూపాలపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో 420 హామీలను ఇచ్చి ఆరు గ్యారంటీల ను అమలు చేస్తామని చెప్పడం జరిగిందని, ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం హామీలను అమలు చేయాలని కోరారు. రాబోయే రోజుల్లో రాష్ట్రం మళ్లీ అభివృద్ధి పథంలో నడవాలంటే,ప్రజల సంక్షేమం, రైతుల భరోసా, పేదల హక్కుల కోసం కేసీఆర్ వంటి నాయకత్వం అవసరమని ప్రజలే కోరుకుంటున్నారని ఆయన అన్నారు. మనం చేసిన పనులే ప్రజలకు ఎక్కడి కెళ్లినా కనిపించే పరిస్థితి ఉంద న్నారు. కానీ గత రెండు సంవత్సరాలుగా పాలకులు ప్రజలకు అవసరమైన ఒక్క అభివృద్ధి పనిని కూడా చేయలేకపోయారని విమర్శించారు. ప్రజల అవసరాలు, అభివృద్ధి గురించి వారికి ఎలాంటి ఆలోచన లేదని అన్నారు. బిఆర్ఎస్ జెండా మళ్లీ ఎగురుతుందో అక్కడే ప్రజలు ఆశించే అభివృద్ధి పనులు జరుగుతాయని అన్నారు. రాబోయే ఎన్నికల్లో భూపాలపల్లి మళ్లీ టిఆర్ఎస్ గెలవలసిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం/గణపురం:**వలసలు నివారించేందుకు ప్రవేశపెట్టిన ఉపాధి హామీ పనులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ కట్కూరి రాధికశ్రీనివాస్, ఉప సర్పంచ్ ఓరుగంటి కృష్ణ, పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఫీల్డ్ ఛానల్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఉపాధి హామీ పనులకు సకాలంలో వచ్చి కొలతల ప్రకారం పనులు చేయాలన్నారు. ఉపాధి హామీ కూలీలు ఐరిష్ విధానంలో హాజరు కావాలని ప్రతిరోజు రెండు పర్యాయాలు హాజరు ఉంటుందని, తెలిపారు. ఉపాధి పనిచేసే వారికి ప్రతిరోజు వేతనం 307 రూపాయలు కూలి పడే విధంగా చూడాలని ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీదేవి కి ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి విజేందర్, ఈసీ రాజు, టెక్నికల్ అసిస్టెంట్ సంపత్ రైతులు, సిరిగినేని బాబు రావు, తడక సాంబయ్య, వైనాల వెంకటేశ్వర్లు, యువజన నాయకులు మచ్చిక రక్షిత్, శివ, రావుల సురేష్ పాల్గొన్నారు.

## యాదవ మహాసభ మండల అధ్యక్షుడిగా రాజయ్య యాదవ్

**ప్రజాపక్షం/గణపురం:**గణపురం మండలంలోని అప్పయ్య పల్లి గ్రామానికి చెందిన దోమల రాజయ్య యాదవ్ యాదవమహాసభ గణపురం మండల అధ్యక్షునిగా తెలంగాణ యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు జున్ను సదయ్య యాదవ్ నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. రాజయ్య యాదవ్ గొల్ల కురుమలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడం లో సమర్థుడు అని ఎవరికి కష్టం వచ్చినా నేనున్నానంటూ ముందుకు వచ్చే స్వభావం కలిగిన నాయకుడు రాజయ్య యాదవ్ సేవా భావం గుర్తించిన యాదవ మహాసభ జిల్లా కమిటీ గణపురం మండల అధ్యక్షులు గా నియమించారు. సంఘాన్ని అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా రాజయ్య యాదవ్ మాట్లాడుతూ, తనపై జిల్లా రాష్ట్ర కమిటీపెట్టుకున్న నమ్మకాన్ని నిలబెడుతానన్నారు. జిల్లా అధ్యక్షులు సదయ్య యాదవ్ కు రాష్ట్ర కమిటీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## మినీ జీపిఎల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**ప్రజాపక్షం/కమలాపూర్:**కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలో సోమవారం సంక్రాంతి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకోని మినీ జీపిఎల్ క్రికెట్ టోర్నమెంట్ ను నాయకులు బండి కళాధర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గం వార్డు సభ్యులు పిల్లల రాజు, గుడికందుల మధు, పాక రాజు, భయగాని సుమంత్, బండి నాగరాజు, నాయకులు బండి నవీన్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... క్రీడల వలన మానసిక ఆరోగ్యం కూడా ఉంటుందని అన్నారు. అలాగే క్రీడాకారులు ఆట పై దృష్టి పెట్టి, క్రీడా స్ఫూర్తితో ముందుకు వెళ్ళాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారందరికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఎంపిని కలిసిన కాంగ్రెస్ నాయకులు



**ప్రజాపక్షం/జనగామ:** వరంగల్ ఎంపి కడియం కావ్యను హన్మకొండలోని ఆమె స్వగృహంలో జనగామ జిల్లా కాంగ్రెస్ నాయకులు జాయ మల్లేష్, ప్రఖ్యాత ఒగ్గు కళాకారుడు ఒగ్గు రవిలు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె జనగామలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి ఆరా తీసారు.

## ఎస్‌టిహాస్టల్ విద్యార్థిపై దాడిచేసిన నిందితుడి అరెస్ట్

**ప్రజాపక్షం/కొడకండ్ల:** మండల కేంద్రంలోని ఎస్‌టిహాస్టల్ విద్యార్థిపై దాడికి పాల్పడిన నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు కొడకండ్ల ఎస్ఐ చింతరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఈనెల 1వ తేదీన మండల కేంద్రంలోని ఎస్టీ హాస్టల్ లో ఉంటున్న ఓవిద్యార్థిపై బురక నవీన్ అనే వ్యక్తి దాడి చేసి గాయ పరిచాడని, బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. నిందితుడు నవీన్‌ను సోమవారం అదుపులోకి తీసుకుని విచారణ అనంతరం రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు. తాగిన మత్తులో ఎవరైనా చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడినట్లయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలపై చలో అసెంబ్లీ

**ప్రజాపక్షం/గూడూరు;**రిటైర్డ్ ఉద్యోగుల సమస్యల కోసం చలో అసెంబ్లీ పిలుపునివ్వగా మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలోని రిటైర్డ్ ఉద్యోగులను పోలీసులు ముందుస్తుగా అదుపులో తీసుకున్నారు .ఈసందర్భంగా రిటైర్డ్ ఉద్యోగులు మాట్లాడుతూ పోలీస్ నిర్బంధంతో మా నిరసనను రాష్ట్ర ప్రభుత్వం ఆపలేదని రిటైర్డ్ ఉద్యోగస్తుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళ్తామని అన్నారు.రిటైర్డ్ సంఘం నాయకలు రావుల సత్యనారాయణ చిరబిక్షపతి ఎర్రబెల్లి ప్రభాకర్‌రావు చిన్నబోయిన ఉప్పలయ్య ధోనియాదగిరి బుర్రి కోమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి స్కూల్ బిల్డింగ్ నిర్మాణానికి శంకుస్థాపన

**ప్రజాపక్షం/గూడూరు;** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం మర్రిమిట్ట గ్రామంలో ఎంజిఎంఆర్ ఇజిఎస్‌లో సాంక్షన్ అయినటువంటి అంగన్వాడి స్కూల్ బిల్డింగ్ నిర్మాణాన్ని సిడిపిఒ నీలిమ సర్పంచ్ భానోత్ పూర్ణచందర్ కలిసిసోమవారం భూమి పూజ కార్యక్రమంలో పాల్గోని ముగ్గు పోసి పనులను పనులను ప్రారంభించారు. సర్పంచ్ పూర్ణచందర్ బిల్డింగ్ నిర్మాణానికీ కృషి చేయడం జరిగిందని అన్నారు. ఈకారక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ కళావతి సినియర్ అసిస్టెంట్ జయకృష్ణ గ్రామ కార్యదర్శి గుగులోత్ మధు వర్క్ ఇన్స్‌పెక్టర్ రాజు ఎర్రయ్య జగన్ రమేష్ హేస్సేన్ ముఖేష్ వెంకన్న బాలు యాకయ్య తాటి సునిల్ గూడూరు మండల కాంగ్రెస్ మాజీ టాన్ అధ్యక్షుడు సయ్యద్ కరీం పాష గ్రామ సిబ్బంది పాల్గోన్నారు.

## గ్రిల్ పనుల పరిశీలన

**ప్రజాపక్షం/ములుగు:**మరికొద్ది రోజుల్లో మేడారం సమ్మక్క సారలమ్మ జాతర ప్రారంభం కానున్న నేపథ్యంలో సమ్మక్క సారలమ్మ పడిగిద్దరాజు, గోవిందరాజు గద్దెల ప్రాంతాల్లో జరుగుతున్న గ్రిల్ పనుల పురోగతిని ఎస్‌పి పరిశీలించారు. గ్రిల్ పనులను అత్యంత త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కల్గకుండా, ప్రశాంతంగా దర్శనం కల్పించేలా పనులు జరగాలని సూచించారు. అదేవిధంగా క్యూలైన్ గ్రిల్ పనులను కూడా పరిశీలించి, పనుల నాణ్యతతో పాటు భక్తుల సౌకర్యానికి ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులకు తెలిపారు.

## ఎపి తరహాలో తెలంగాణలోనూ బిసి అట్రాసిటీ చట్టం

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:**ఎపితరహాలో తెలంగాణలోనూ బిసి అట్రాసిటీ చట్టం తీసుకురావాలని తెలంగాణ తెలుగుదేశం రాష్ట్ర బిసిఅధ్యక్షుడు అల్లాదుర్గం వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం బచ్చన్నపేటలో ఆయన ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎపి సిఎం నవ అంబేద్కర్ నా రా చంద్రబాబు నాయుడు బిసిల రక్షణ కో సం బిసి అట్రాసిటీ చట్టాన్ని ప్రవేశపెట్టడం పట్ల తెలంగాణ రాష్ట్ర బిసివిభాగం హర్షం వ్యక్తం చేసింది.ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ చట్టం దేశంలోని బీసీలందరికీ గర్వకారణమని కొనియాడారు.

# సొంత ఇంటి కల నెరవేర్చడమే లక్ష్యం



**ప్రజాపక్షం/భూపాలపల్లి :**పేదలకు సొంత గృహం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద మంజూరైన ఇండ్ల నిర్మాణ పనులలో వేగం వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిపై మున్సిపల్, ఎంపిడిఓలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా మొత్తం 3,943 ఇండ్లకు మంజూరు కాగా, ఇప్పటివరకు 3,178 ఇండ్లకు మార్కౌట్ పూర్తయ్యిందని తెలిపారు. మంజూరు అయినా ప్రారంభం కానివి 765, బిలో బేస్ మెంట్ దశలో 695, బేస్ మెంట్ దశలో 1,196 రూఫ్ దశలో 498, పూర్తి దశలో 762 ఉన్నాయని, మొత్తం 27 ఇండ్లు పూర్తి అయినట్లు తెలిపారు. భూపాలపల్లి నియోజకవర్గం పరిధిలో మొత్తం 3,107 ఇండ్లు మంజూరు కాగా, 2,533 ఇండ్లకు మార్కౌట్ పూర్తయ్యిందని, ఈ నియోజకవర్గంలో ఇప్పటివరకు 26 ఇండ్లు పూర్తయ్యాయని తెలిపారు. మంథని నియోజకవర్గం పరిధిలో మొత్తం 836 ఇండ్లు మంజూరు కాగా, 645 ఇండ్లకు మార్కౌట్ పూర్తయ్యిందని, ఈ నియోజకవర్గంలో ఒక ఇల్లు పూర్తయ్యిందని మిగిలిన వాటిని వేగవంతం చేయాలని ఆదేశించారు. ఇండ్ల నిర్మాణంలో ఆలస్యం లేకుండా ప్రతి దశను క్రమబద్ధంగా పూర్తి చేయాలని, లబ్ధిదారులకు అన్ని సౌకర్యాలు అందేలా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని స్పష్టం చేశారు. మిగిలిన ఇండ్లను కూడా త్వరితగతిన పూర్తి చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, గృహ నిర్మాణశాఖ పిడిఎఫ్ మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, డీఈ శ్రీకాంత్, అన్ని మండలాల ఎంపీడీవోలు పాల్గొన్నారు

## రైతులకు మేలు చేయడమే కాంగ్రెస్ ధ్యేయం



**ప్రజాపక్షం/మహబూబాబాద్:**రైతులకు మేలు చేయడమే కాంగ్రెస్ ధ్యేయమని, మున్నేరు వాగు పరివాహక రెడ్యాల ఆనకట్ట వరద ఉధృతికి దెబ్బతిన్న నేపథ్యంలో వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఇరిగేషన్ అధికారులను మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్ రెడ్డి ఇరిగేషన్ అధికారులను కోరారు. సోమవారం ఇరిగేషన్ అధికారు లతో కలిసి ఆయన రెడ్యాల ఆనకట్టను పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ గత వర్షా కాలంలో వరద ఉధృతి కి పంటపొలాలుదెబ్బతిన్నాయని, ఈ విషయంపై ఎమ్మెల్యే డా.మురళీ నాయక్ పలుమార్లు ప్రభుత్వానికి నివేదిక అందించారని, వీటిని వెంటనే మరమ్మతులు పూర్తి చేసి రైతులకు సాగునీటి సదుపాయం మెరుగుపర్చాలని ఆయన కోరారు. ఆయకట్టు మరమ్మతులు చేస్తే భూగర్భ జలమట్టం పెరుగుతుందని రైతులకు పంట సాగుకు మేలవుతుందన్నారు. అధికారులతో కలిసి మున్నేరు వాగును పరిశీలించిన ఆయన, వర్షాకాలానికి ముందే అవసరమైన పనులు పూర్తిచేయాలని సూచించారు. మున్నేరు వాగు ఆనకట్ట దెబ్బతిని రెడ్యాల, బమాండ్లపల్లి, లక్ష్మి పురం,నడివాడ గ్రామ రైతుల పంటలు వరద కు పూర్తి గా కొట్టుకుపోయాయని ఆవేదన వ్యక్తంచేశారు.ఈ పరిశీలనలో ఇరిగేషన్ అధికారులు ఎస్ఇ రామకృష్ణ , ఈఈ వీరస్వామి ,డిఈ అప్పయ్య ,ఏఈ శ్రావణి, రైతులు పాల్గొన్నారు.

## బ్రిడ్జి పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు



**ప్రజాపక్షం/ములుగు:**మేడారం సమ్మక్క సారలమ్మ జాతరను దృష్టిలో ఉంచుకొని మల్లంపల్లి బ్రిడ్జి నిర్మాణ పనులను ఎస్‌పి కేకాన్ సుధీర్ రామనాథ్ పరిశీలించారు. మేడారం జాతర సమయంలో భక్తులకు వాహన రాకపోకల్లో ఎలాంటి అంతరాయం కలగకుండా బ్రిడ్జి పనులను అత్యంత సమర్థవంతంగా తక్కువ కాలంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులైన జాతీయ రహదారి డిఈ కిరణ్‌కుమార్, ఏఈ చేతన్‌ను ఆదేశించారు. బ్రిడ్జి పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించేందుకు తాను స్వయంగా మరల వస్తానని, అలాగే స్థానిక సిఐ, ఎస్ఐలు తరచూ పనుల స్థితిగతులను పరిశీలిస్తానని అలాగే తనకు ఎప్పటికప్పుడు నివేదికను సమర్పించాలని తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా బ్రిడ్జి పనులను వేగంగా పూర్తి చేసేలా చూస్తూ, భక్తులకు సురక్షితంగా, సాఫీగా, వాహన రాకపోకలు జరిగేలా అన్ని చర్యలు చేపడుతున్నట్లు ఎస్‌పి తెలిపారు. జాతీయ రహదారి శాఖ డిఈ కిరణ్ కుమార్, ఏఈ చేతన్,ములుగు సిఐ సురేష్, ప్రొబషనరీ ఎస్ఐ చంద్రశేఖర్, పాల్గొన్నారు.

## సీఎం కప్ 2026 పోటీల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**ప్రజాపక్షం/భూపాలపల్లి :**సీఎం క్రీడా పోటీలు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాల్లో జిల్లా యువజన సర్వీసులు, క్రీడల శాఖ ఆధ్వర్యంలో సీఎం క్రీడా కప్ పోటీలు నిర్వహణపై ఎంపీడీఓలు, ఎంఈఓలు, పిజికల్ డైరెక్టర్లుతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం క్రీడా పోటీలు గ్రామ స్థాయిలో ఈ నెల 17నుండి 22 వరకు, మండల స్థాయిలో ఈ నెల 28 నుండి 31 వరకు, నియోజ కవర్గ స్థాయిలో ఫిబ్రవరి 3 నుండి 7 వరకు, జిల్లా స్థాయిలో ఫిబ్రవరి 10వ తేదీ నుండి 14వ తేది వరకు, రాష్ట్ర స్థాయిలో ఫిబ్రవరి 19 నుండి 26 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. అన్ని మండలాలు, మున్సిపాలిటీ పరిధిలో జరిగే ఈ సీఎం కప్ క్రీడా పోటీలలో సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ విభాగాలలో బాల బాలికలకు, పురుషులు )లకు ఖో ఖో, కబడ్డీ వాలీబాల్, అథ్లెటిక్స్ విభాగాలలో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సీఎం కప్ క్రీడా పోటీలలో అధిక సంఖ్యలో క్రీడా కారులు పాల్గొనేలా గ్రామస్థాయి వరకు ప్రజలకు సమాచారం చేరేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. ఈనెల 8, 9 తేదీలలో అన్ని మండలాల్లో టార్చ్ రిలే కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించాలని ఎంపీడీవోలను, ఎంఈఓ లను, పిడీలను ఆదేశించారు. క్రీడా పోటీలలో విద్యార్థులు పాల్గొనేలా మండల విద్యా శాఖ అధికారులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆన్లైన్ ద్వారా నమోదైన వారు మాత్రమే క్రీడా పోటీల్లో పాల్గొనడానికి అర్హులని ఆయన తెలిపారు. ఆసక్తి కలిగిన క్రీడాకారులు www.satg.telangana.gov.in లో ఆన్లైన్ లో రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదరపు కలెక్టర్ విజయలక్ష్మి, యువజన సర్వీసులు క్రీడల శాఖ అధికారి రఘు, జిల్లా విద్యాశాఖ అధికారి ఎం రాజేందర్, మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, యువజన సర్వీసులు శాఖ సిబ్బంది శివ సాగర్, తదితరులు పాల్గొన్నారు.

## చిత్తడి నేలల వివరాలను క్షేత్రస్థాయిలో డేటాను సమర్పించాలి

**ప్రజాపక్షం/భూపాలపల్లి :**జిల్లాలో ఉన్న చిత్తడి నేలల వివరాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమగ్ర డేటాను సమర్పించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో జిల్లా అటవీశాఖ అధికారి నవీన్ రెడ్డి తో కలిసి జిల్లా వెట్ ల్యాండ్ (చిత్తడి నేలలు) కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ చిత్తడి నేలల ప్రాము ఖ్యత, పర్యావరణ పరిరక్షణలో వాటి పాత్ర, చిత్తడి నేలల నోటిఫికేషన్ అవసరాన్ని వివరించారు. జిల్లాలో చిట్యాల మండలం లోని గోపాల పూర్ చెరువును పైలెట్ ప్రాజెక్టు గా తీసుకొనున్నట్లు తెలిపారు. ఈ చెరువు ద్వారా 4 గ్రామాలకు చెందిన 15 వందల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నట్లు తెలిపారు. కమిటీ సభ్యులు క్షేత్ర స్థాయిలో పర్యటించి చిత్తడి నేలల స్థితిగతులు, విస్తీర్ణం, వినియోగం తదితర వివరాలను సేకరించి నివేదికగా సమర్పించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, భూపాలపల్లి డివిజన్ ఇరిగేషన్ ఈ ఈ బసవ ప్రసాద్, ఆర్డీఓ హరికృష్ణ, మత్స్య శాఖ అధికారి విజయ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, అటవీ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్టియు క్యాలెండర్ ఆవిష్కరణ

**ప్రజాపపక్షం/గూడూరు/కొత్తగూడ;**పిఆర్‌టియు టీఎస్ కొత్తగూడ మండల శాఖ ఆద్వర్యంలో నూతన సంవత్సర 2026 క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం సోమవారం కొత్తగూడ మండలంలోని మండల వనురల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొత్తగూడ మండల విద్యాధికారి గుమ్మడి లక్ష్మి నారాయణ హాజరై క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈసందర్బంగాలక్ష్మి నారాయణ మాట్లాడుతూ ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణ విద్యాభివృద్ధి లక్ష్యంగా సంఘం ముందుకు సాగుతుందని పేర్కోన్నారు. ఈకార్యక్రమంలో సంఘం నాయకులు ఇర్పు చంద్రయ్య సువర్ణపాక కృష్ణ ఆశ్రమ పాఠశాల ప్రధానోఉపాధ్యాయులు పులసం శ్రీలత, డి అంజయ్య ,పిదివ్య ,ఈ బాబు రావు ,రామయ్య, సంపత్‌రావు ,రామస్వామి ,వాసం పాపయ్య ,జిడి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మేడారం జాతరలో తీసుకోవాల్సిన చర్యలపై అధికారుల నియామకం

**ప్రజాపక్షం/ములుగు:**జిల్లా వైద్యారోగ్యశాఖ కార్యాలయంలో జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్‌రావు మాట్లాడుతూ సమ్మక్క సారలమ్మ జాతరలో 2026 మేడారం మెడికల్ క్యాంప్ ఏర్పాటు, మౌళిక సదుపాయాలు, మందుల పంపిణీ, పటిష్టమైన నిర్వహణ కొరకు అధికారులను నియమిస్తున్నామని, ఆరోగ్య సూత్రాలు, జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు ప్రచారం కొరకు మాస్ మీడియా విభాగం కరపత్రాలను ఆరోగ్య ప్రదర్శనశాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ విపిన్ కుమార్, జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ రణధీర్, డెమో సంపత్, సూపరింటిండెంట్ విజయభాస్కర్, సీనియర్ అసిస్టెంట్ గణేష్, జిల్లా మెడికల్ స్టోర్ ఇన్‌చార్జి వినోద్, ఫార్మసి ఆఫీసర్స్ హిమ కిరణ్, వెంకటేష్, తిరుపతిరెడ్డి, కిరణ్, తదితరులు పాల్గొన్నారు

## ములుగు జిల్లా పిఎస్‌హెచ్‌ఎం ఏటిజి కార్యవర్గం ఎన్నిక



**ప్రజాపక్షం/ములుగు:** ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుల ముఖ్య సమావేశం గోవిందరావుపేట పివిఆర్ కన్వెన్షన్ హాల్‌లో సోమవారం నిర్వహించగా నూతన కమిటీ ఎన్నుకున్నారు. కమిటీ ములుగు జిల్లా అధ్యక్షులుగా పి శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా ఎం మధు, మహిళా ఉపాధ్యక్షులుగా జె ప్రజ్ఞ, జిల్లా ప్రధాన కార్యదర్శిగా వి వేణుగోపాల్, కోశాధికారిగా జె నాగేశ్వర్‌రావులు ఎన్నికయ్యారు. పిఎస్‌హెచ్‌ఎంస్ అసోసియేషన్ నూతన అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాల స్థాయిలో విద్యార్థులకు విలువలతో కూడిన నాణ్యమైన విద్యను అందించే లక్ష్యంతో పనిచేయాలని సూచించారు. ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. కార్యవర్గ సభ్యులు నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.

# రేగోడ్‌ను సంగారెడ్డి జిల్లాలో కలపండి:కలెక్టర్‌కు వినతి

ప్రజాపక్షం/రేగోడ్ : మండలాన్ని సంగారెడ్డి జిల్లాలో కలపాలంటూ సోమవారం జరిగిన ప్రజావాణిలో కలెక్టర్ కు వినతి పత్రాలు అందజేశారు మెదక్ జిల్లాలో ఉండడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని సంగారెడ్డి జిల్లాలో చేర్చడం వల్ల అనుకూలంగా ఉంటుందని కలెక్టర్ ను కోరారు గామ పంచాయతీలో అభివృద్ధి పనులు చేసిన పెండింగ్ బిల్లులు మంజూరు చేయించాలని రేగోడ్ మండల మాజీ సర్పంచల ఫోరం అధ్యక్షుడు రవిందర్ ప్రజాణిలో దరఖాస్తు చేశారు రేగోడ్ ప్రభుత్వ ఆసుపత్రిలో 18 నెలలుగా నైట్ వాచ్మెన్ గా పనిచేస్తున్న వేతనాలు ఇవ్వడం లేదని రేగోడ్ గ్రామానికి చెందిన లాలప్ప వినతి పత్రం అందజేశారు మిషన్ భగీరథ పథకంలో లైన్మెన్ గా పనిచేసిన తనను తొలగించారంటూ మర్పల్లి గ్రామానికి చెందిన మాణిక్యం వినతి పత్రం అందజేశారు ప్రమాదవశాతం తన భార్య మరణించిందిని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఈశ్రమ కార్డు ఉన్న ఇన్సూరెన్స్ రాలేదని సంగామేశ్వర్ తాండాకు చెందిన శంకర్ నాయక్ వినతి పత్రం అందజేశారు ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు రావడం లేదు ఇందిరమ్మ ఇండ్ల నిర్మించుకున్న బిల్లులు రావడంలేదని గజవాడ గ్రామం తో పాటు ఆయా గ్రామాల లబ్దిదారులకు ప్రజలు దరఖాస్తూ చేశారు అర్హతలు ఉన్నప్పటికీ ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కాలేదని ఇండ్లు మంజూరు చేయించాలని పలు గ్రామాల లబ్దిదారులు కోరారు

### ఈ ఎంపిడిఓ మాకొద్దు

డిప్యూటేషన్ పై పనిచేస్తున్న రేగోడ్ ఎంపీడీవో సీతారామమ్మ మాకు వద్ద అంటూ రేగోడ్ సర్పంచ్ సుల్తాన్ ఫర్వీన్ చోటు మియాతో పాటు ఆయా గ్రామాల



సర్పంచులు కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు రేగోడ్ ఎంపీడీవో డిప్యూటేషన్ పై ధ లో పనిచేస్తుడగా లో ఉండాల్సిన ఎంపీడీవో డిప్యూటేషన్ పై రేగోడ్ లో పోస్టింగ్ ఇవ్వడం పై గ్రామాల అభివృద్ధి కుంటుపడుతుందని అన్నారు డిప్యూటేషన్ రద్దు చేసి రెగ్యులర్ ఎంపీడీవో ను నియమించాలని అన్నారు.

# ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ మెడల్సిప్ అవార్డు



ప్రజాపక్షం/నర్సాపూర్: నర్సాపూర్ లైన్స్ క్లబ్ ఆఫ్ స్నేహబంధు 320డి కి హైదరాబాదులోని నిమ్మల కన్వెన్షన్ హాల్లో గవర్నర్ ఏ అమర్నాథ్ రావు ఆధ్వర్యంలో. ఆదివారం .జరిగిన కార్యక్రమంలో నర్సాపూర్ లైన్స్ క్లబ్ కు చెందిన మణికొండ రాఘువేంద్రరావు కు ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ మేడల్షిప్ అవార్డు ప్రధానం చేయడం జరిగింది. డాక్టర్ టి రామకృష్ణారెడ్డి పిడిజి, జోనల్ చైర్మన్ బుచ్చేష్ యాదవ్, నరసింహారెడ్డి, ఫస్ట్ ప్రెసిడెంట్ జైపాల్, లైన్స్ క్లబ్ సభ్యులు అశోక్, వైకుంతం, సంజీవ్, నరసింహ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల విద్యార్థుల-కుమినరల్ వాటర్ ప్లాంట్ బహుకరణ



ప్రజాపక్షం/నర్సాపూర్: నర్సాపూర్ పట్టణంలోని జడ్.పి.హెచ్.ఎస్ బాలుర పాఠశాల లో రామ్ కి గ్రూప్ ఆఫ్ కంపెనీ సహకారంతొ సోమవారం మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా రామ్ కి గ్రూప్ ఆఫ్ కంపెనీ యాజమాన్యం రాధాకృష్ణ సాయి మాట్లాడుతూ, విద్యార్థులకు స్వచ్ఛమైన మంచినీటిని అందించాలనే ఉద్దేశంతో తమ కంపెనీ ఆధ్వర్యంలో మినరల్ వాటర్ ప్లాంటును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బాలుర పాఠశాలలో మినరల్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటుచేసిన రామ్ కి గ్రూప్ ఆఫ్ కంపెనీకి రెండవ వార్డు మాజీ కౌన్సిలర్ లతా రమేష్ యాదవ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సామ్య నాయక్, వీరేశం, సుచరిత పాల్గొన్నారు.

# సర్పంచ్‌లఫోరం అధ్యక్షునిగా భాను ప్రకాష్‌రెడ్డి ఎన్నిక

ప్రజాపక్షం/నిజాంపేట్: నిజాంపేట్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా నందగోకులం గ్రామ సర్పంచ్ భాను ప్రకాష్ రెడ్డిని ఎన్నిక ఉపాధ్యక్షుడిగా చల్మెడ గ్రామ సర్పంచ్ బొమ్మన మల్లేశం, లను మండలంలోని సర్పంచ్ లు ఎక్కగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో నూతన ఎన్నికైన నూతనంగా ఎన్నికైన అధ్యక్షుని ఉపాధ్యక్షులను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నాపై నమ్మకం ఉంచి నాకు మండల సర్పంచుల పోరం అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, మైనంపల్లి హనుమంతరావు,కాంగ్రెస్ పార్టీ నాయకులకు నాతోటి సర్పంచ్ ఉప సర్పంచ్లకు ధన్యవాదాలు తెలియజేస్తూ రానున్న రోజుల్లో మండల అభివృద్ధికి సహకరిస్తామని తెలిపారు. అనంతరం మాజీ సర్పంచ్ అమర సేనా రెడ్డి మాట్లాడుతూ మండలంలో కాంగ్రెస్ పార్టీ 10మంది సర్పంచులతో మండల సర్పంచుల పోరం అధ్యక్షుడు ఉపా



ధ్యక్షులను ఎన్నుకోవడం జరిగిందన్నారు. గతంలో టిఆర్ఎస్ పార్టీ కంచుకోటగా ఉన్న మండలాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడం జరిగిందని ఇదే స్ఫూర్తితో మండల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తామని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, పట్టణ అధ్యక్షులు కొమ్మాట బాబు,బాల్రెడ్డి, సర్పంచులు రామచందర్ నాయక్, బాబు నాయక్, నాయకులు మధుసూదన్ రెడ్డి, లింగం గౌడ్, సూరా రాములు, మంగలి పల్లి నజం,మధు, శ్రీశైలం పాల్గొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమాన్ని వినియోగించుకోవాలి

### తహసిల్దార్ శ్రీనివాస్ పిలుపు




ప్రజాపక్షం/నిజాంపేట్ : జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి సోమవారము మండల కేంద్రం లోని తహసిల్దార్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తహసిల్దార్ శ్రీనివాస్ తెలిపారు. మండలంలో రైతులకు ప్రజలకు ఏమైనా ఇబ్బందులు ఉన్నట్లయితే వారి సమస్యల పరిష్కారానికి ప్రతి సోమవారము ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇట్టి వినతులను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజిరెడ్డి, ఎంపీ ఓ నరసింహారెడ్డి, ఆర్ డబ్ల్యు ఎస్ ఏ ఈ బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై పోలీసుల అవగాహన

ప్రజాపక్షం/టేక్మాల్: రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వాహనదారులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్ఐ అరవింద్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం పోలీసులు వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్.ఐ అరవింద్ కుమార్ మాట్లాడుతూ, వాహనదారులు విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. కేవలం జరిమానాలు విధించడమే పోలీసుల ఉద్దేశ్యం కాదని, ప్రజల ప్రాణ రక్షణే తమ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని హెచ్చరించారు. నిబంధనలు పాటిస్తూ హెల్మెట్ ధరించి వాహనాలు నడుపుతున్న వారిని ఎస్ఐ, సిబ్బంది ప్రత్యేకంగా



శాలువా తో సన్మానం చేసి అభినందించారు. వారు ఇతరులకు ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమం లో సిబ్బంది కృష్ణ దేవదాసు రామకృష్ణ రెడ్డి రవి తదితరులు పాల్గొన్నారు.

# రేగోడ్‌లో నార్కోటిక్ డాగ్ తనిఖీలు

ప్రజాపక్షం/రేగోడ్: మండల కేంద్రంలో గంజాయి గుట్కా మత్తు పదార్థాలను గుర్తించేందుకు నార్కోటిక్ తనిఖీలు చేపడుతున్నామని రేగోడ్ ఎస్ఐ పోచయ్య తెలిపారు సోమవారం రేగోడ్ లో పలు దుకాణాలు హోటల్ నార్కోటిక్ డాగ్ తనిఖీలు చేశారు నిషేధిత మత్తు పదార్థాలు కలిగి ఉంటే కేసులు నమోదు చేస్తామని అన్నారు.

# రాంగ్ రూట్లో ప్రయాణం ప్రమాదకరం

### సిఐ రేణుక రెడ్డి

ప్రజాపక్షం/అల్లాదుర్గం: మెదక్ జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు ఆదేశానుసారం సోమవారం నేషనల్ రోడ్ సేఫ్టీ లో భాగంగా అల్లాదుర్గం నేషనల్ హైవే అండర్ పాస్ వద్ద వాహనదారులకు సీఐ రేణుక రెడ్డి రోడ్డు భద్రత అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్క వాహనదారుడు హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించి వాహనాలు నడపాలని రాంగ్ రూట్లో ప్రయాణం ప్రమాదకరమని రాంగ్ రూట్లో ప్రయాణించరాదని తెలిపారు. హెల్మెట్ ధరించిన వారికి శాలువాతో సత్కరించి ప్రతి ఒక్కరు ఎలిమెంట్ ధరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శంకర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# జిల్లా సర్పంచ్‌ల ఫోరం ఉపాధ్యాక్షులుగా నవీన్, ప్రధాన కార్యదర్శిగా వెంకటేశ్వర్



ప్రజాపక్షం/శివ్వంపేట : జిల్లా సర్పంచ్‌ల ఫోరం ఉపాధ్యాక్షులుగా పెద్దగొట్టిముక్ల సర్పంచ్ మోకాళ్ల నవీన్, ప్రధాన కార్యదర్శిగా శివ్వంపేట సర్పంచ్ రాజిపేట వెంకటేశ్వర్ ఏగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికైన నవీన్, వెంకటేశ్‌లు మాట్లాడుతూ తమపై నమ్మకంతో జిల్లాస్థానంలో చోటు కల్పించిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచ్‌ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

### మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులుగా మురళీగౌడ్

మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులుగా పిల్లుట్ల సర్పంచ్ బుర్ర మురళీగౌడ్ ఎంపిక కావడం పట్ల పిల్లుట్ల గ్రామస్థులతో పాటు మండల ప్రజలు, నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

# ఆసుపత్రికి వెళ్లి ఎమ్మెల్యే పరామర్శ..

ప్రజాపక్షం/శివ్వంపేట : శివ్వంపేట మండలం సీతారాంతండా సర్పంచ్ సహదేవ్ భార్య నీరజ రోడ్డు ప్రమాదానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి బీఆర్ఎస్ మండలాద్యక్షులు రమణాగౌడ్‌తో కలసి పరామర్శించారు. అండగా ఉంటానని వారికి భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో గూడురు మాజీ సర్పంచ్ స్వరాజ్యలక్ష్మి శ్రీనివాస్‌గౌడ్, సర్పంచ్ బేగరి నర్సయ్య, ఉపసర్పంచ్ వెంకటేశ్, మాజీ వార్డు సభ్యులు మురళీ ఉన్నారు.



# గ్రామ పంచాయతీలకు ప్రత్యేక నిధులు విడుదల చేయాలి

### మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి

ప్రజాపక్షం/పాపన్నపేట: గ్రామ పంచాయతీ లకు ప్రత్యేక నిధులు విడుదల చేసి గ్రామాల అభివృద్ధికి చేయూత ఇవ్వాలని మెదక్ మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రికి కోరుతూ బహిరంగ లేఖ రాశారు. సోమవారం యూసఫ్ పేట లోని ఆయన స్వగృహంలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ, గత రెండేళ్ళుగా ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామాలు కుంటుపడిపోయాయని. మేజర్ గ్రామ పంచాయతీ లకు 50లక్షలు, మైనర్ పంచాయతీలకు 30 లక్షలు, చిన్న పల్లె పంచాయతీలకు 20 లక్షల రూపాయల చొప్పున ప్రత్యేక నిధులు విడుదల చేసి నూతన సర్పంచులతో గ్రామాల అభివృద్ధికి చేయూత అందించాలని ఆయన డిమాండ్ చేశారు.

# రైతులకు ధాన్యం బోనస్ చెల్లించాలి

ప్రజాపక్షం/పాపన్నపేట: వరి సన్న ధాన్యం కొనుగోలు చేసిన ప్రభుత్వం వెంటనే రైతులకు బోనస్ చెల్లించాలని బిజెపి మండల అధ్యక్షుడు సంతోష్ చారి డిమాండ్ చేస్తూ సోమవారం తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ సతీష్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రైతులకు హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రైతుల శాపంగా మారిందన్నారు. సన్న వడ్లపై వడ్లపై క్వింటాలకు 500 రూపాయలు బోనస్ ఇస్తామని మాట ఇచ్చిన రేవంత్ రెడ్డి సర్కార్ ఇప్పటివరకు 40 శాతం రైతులకు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారన్నారు.

# నేటి ప్రజావాణి కార్యక్రమానికి 42 వినతులు

### జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య



**ప్రజాపక్షం/ సంగారెడ్డి :** ప్రజావాణి లో వచ్చిన సమస్యల సత్వర పరిష్కారానికి అదికారులు ప్రత్యేక చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అదికారులకు సూచించారు. కలెక్టరేట్ గ్రీవెన్స్ హాల్లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి వివిధ సమస్యలపై జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ,అడిషనల్ కలెక్టర్లు మాదురి, పాండు నారాయణ ఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతిలో కలసి వినతులను స్వీకరించారు. ఈ సందర్బంగ ఆర్జీదారురుల భూసమస్యలు అసరా పించన్లు ఉద్యోగ కల్పన తదితర అంశాలతో పాటు పంచాయితీ వ్యవసాయ డిడబ్ల్యు ఓ హౌసింగ్ లేటర్ పి డబ్ల్యూ డిడి ఆర్ డిఓ మున్సిపల్ రెవెన్యూ బిసిడి ఓ మైన్స్ డిఎస్‌సిఓ తదితర శాఖలకు సంబందించిన పిర్యాదులను కలెక్టర్ కు అందజేశారు. ఆయా వినతులను పరిశీలించి ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కలెక్టర్ సంబందిత శాఖల అధికారులకు ఆదేశించారు. ప్రజా వాణిలో 42 ఆర్జీలు అందాయని తెలిపారు. ఈసందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికే ప్రజావాణి కార్యక్రమానిక ఆర్జీదారుల సమస్యలను వెంట వెంటనే పరిష్కరించాలని సూచించారు. ఉమా హారతి , వివిధ శాఖల జిల్లా అదికారులు ,రెవెన్యూ డివిజనల్ అదికారులు మున్సిపల్ కమీషనర్లు కలెక్టరేట్ ఏ ఓ ప్రజలు పాల్గొన్నారు.

# తాళం వేసిన ఇంట్లో దొంగతనం

### 4 తులాల బంగారం చోరీ

### పని చేయని సిసి కెమెరాలు



**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** ఇంట్లో ఎవరూ లేని సమయంలో గుర్తు తెలియని దుండగులు లూటీకి పాల్పడ్డారు. ఈ ఘటన అల్లాదుర్గం మండలం ముప్పారం గ్రామానికి చెందిన బైండ్ల సునీత ఇంట్లో జరిగింది. తాను కుటుంబ సభ్యులతో కలిసి ఆర్సిపురంలో కూలి పనులు చేసుంటు జీవనం కొనసాగిస్తున్నారు. దసరా పండుగకు ఇంటికి వచ్చి ఆమె బీరువాలో 4 తులాల బంగారం ,కొంత వెండి ను దాచి తాళం వేసి హైదరాబాద్ కు వెళ్లిపోయారు. ఈ ఇంట్లో వారి అత్తమాములు ఉంటారు. ఆదివారం ఆమె ఇంటికి వచ్చి తలుపులు తెరిచి చూడగా బీరువా పగులగొట్టి అందులో దాచిపెట్టిన నాలుగు తులాల బంగారం కొంత వెండి గుర్తుతెలియని దుండగులు ఎత్తుకెళ్లినట్లు గుర్తించారు. ఆ సమయంలో అత్తమామలు దన్నారం వెళ్లినట్లు ఆమె తెలిపారు. దీంతో పోలీసులకు సమాచారం అందించగా ఘటన స్థలానికి చేరుకొని క్లూస్ టైమ్ సహాయం తో దొంగతనం కు సంబంచిన వివరాలను సేకరించారు.ఈ విషయమై బైండ్ల సునీత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు అల్లాదుర్గం ఎస్సై శంకర్ తెలిపారు. గ్రామంలో సిసి కెమెరాల నిఘా ఏర్పాటు ఉన్నప్పటికీ వాటి వినియోగం లేకపోవడంతో నేరస్థులను గుర్తించేందుకు వీలు లేకపోయింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి నేరాల నియంత్రణ లో కీలకపాత్ర పోషించే సిసి కెమెరాల నిఘా ను వినియోగంలోకి తీసుకురావాలని గ్రామస్థులు కోరారు.

# సింగూరు డ్యా మరమ్మతుల నేపథ్యంలో చర్యలపై కలెక్టర్ సమీక్ష



**ప్రజాపక్షం/ సంగారెడ్డి :** సింగూరు డ్యాం మరమ్మతుల నేఫథ్యంలో ప్రజలకు తాగునీటి ఏలాంటి ఇబ్బంది కలగకుండా ముందస్తు కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ సంబందిత శాఖల అధికారులకు సూచించారు. సింగూరు డ్యాం మరమ్మతులలో భాగంగా సింగూరు జలశయం నుండి నీటిని 5175 లెవల్ వరకు ఖాళీ చేయనున్న నేఫథ్యంలో ఏర్పడే పరిణామాలు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు తాగునీటిపై ప్రభావం చూపే గ్రామాలకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు నీటిని వదలడంతో ప్రభావితమయ్యే ఇంటెక్ వెల్స్ వివరాలు బల్క్ నీట సరపరాకు ప్రత్యామ్నాయ మార్గాలు సింగూరు కింద ఉన్న ఆయుకట్టు ప్రాంతాలు అయా ప్రాంతాల రైతులకు ముందస్తు సమచారం అందించే అంశాలపై సోమవారం కలెక్టర్ చాంబర్‌లో జిల్లా కలెక్టర్ నీటీ పారుదల మిషన్ భగీరథ హెచ్ ఎండబ్ల్యూ ఎస్ శాఖల అదికారులతో సమావేశం నిర్వహించి సమగ్రంగ సమీక్షించారు. ఈ సందర్బంగా నీటీ పారుదల శాఖ ఎస్ ఈ రఘునాథ్ రావు మాట్లాడుతూ సింగూరు జలాశయం నుండి 517 .5 లెవల్ వరకు సుమారు 40 రోజుల పాటు ధశల వారీగా (పేస్ట్ మేనర్) పవర్ హౌస్ ద్వారా నీటిని విడుదల చేయనున్నట్లు తెలిపారు. అయినప్పటికి జలాశయంలో 8.17 టీఎం సీల నీటి నిల్వ మిగులుతుందని అందులో సుమారు 8 టీఎంసీల నీటిని తాగునీటి అవసరాలకు వినియోగించవచ్చని కలెక్టర్ వివరించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ సింగూరు నీటిని 517.5 లెవెల్ వరకు ఖాళీ చేయనున్న నేఫథ్యంలో మిగిలిన 8.17 టీఎంసిల నీటిని ఎగ్జిస్టింగగ్ సోర్స్‌ల ద్వారా ప్రజలకు తాగునీటి అవవసరాలకు సరఫరా చేసేలా సమగ్ర యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని అదికారులను ఆదేశించారు.ప్రజలకు తాగు నీటి విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖల సమన్వయంతో పరిచేస్తూ ముందస్తు చర్యలు చేట్టాలని కలెక్టర్ సూచించారు. ఆయా గ్రామాల రైతులకు ముందస్తు సమాచారం తప్పని సరిగా అదించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో అడిషనల్ కలెక్టర్ పాండు మిషన్ భగీరథ ఎస్ ఈ రఘువీర్, ఈఈలు నీటి పారుదల శాఖ ఈఈ బీమ్ హెచ్ఎం డబ్ల్యూ ఎస్ అధికారులు పాల్గొన్నారు.

## హిందు దేవాలయాల అభివృద్ధాపై ప్రభుత్వంకు చిత్త శుద్ధిలేదు

**ప్రజాపక్షం / హుస్నాబాద్ :** తెలంగాణ ప్రభుత్వానికి హిందు దేవాలయాల అభివృద్ది పట్ల చిత్తశుద్ది లేదని డిమాండ్ చేస్తు హిందు వాహిని అధ్వర్యంలో ఉమ్మడి కరీనగర్ జిల్లా హుస్నాబాద్ మండలంలోని పొట్టపెల్లి గ్రామంలో స్వయంగా వేళసిన స్వయం భూ రాజా రాజేశ్వరాదేవాలయం ఉత్తర తెంగాణలో మరో వేములవాడగా తీర్చిదిద్దు తామని హుస్నాబాద్ ఎమ్మెల్యే మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడు ఇచ్చిన మాట నిబెట్టుకోవాలని హుస్నాబాద్ హిందువాహిణి హిందు సంఘాల అధ్వర్యంలో సోమవారం దేవాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. గత ఎమ్మెల్యే దేవాలయంను విస్మరించారని నేడు మంత్రిగా దేవాలయం అభివృద్దిచేయడం లేదని అన్నారు. దేవాలయాల ప్రాంగణంలో మరుగుదొడ్లు, మంచి నీటి సౌకర్యం, అలయముఖద్వారం నిర్మాణం పూర్తిచేయాలని కొరారు.

# పరిశ్రమ అభివృద్ధికి భూసేకరణ కీలకం

### జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య



**ప్రజాపక్షం/ సంగారెడ్డి :** జిల్లాలో పరిశ్రమల అభివృద్ధికి భూసేకరణ అత్యంత కిలకమని భూసేకరణకు భూములు ఇచ్చిన రైతులకు చెల్లించాల్సిన పరిహార ఆవార్డులో ఎలాంటి ఆలస్యం జరగకూడదని జిల్లా కలెక్టర్ పి .ప్రావీణ్య స్పష్టం చేశారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిమ్జ్ రెవెన్యూ టీజీఐఐసి అదికారులతో భూసేకరణపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ ఈ మేరకు సూచనలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమల స్థాపనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. టీజీఐఐసి ప్రాజెక్టులకు మొత్తం 12.635 ఎకరాల భూమి అవసరం కాగా ఇప్పటి వరకు 6,500 ఎకరాల భూసేకరణ పూర్తియినట్లు వెల్లడించారు. పెండింగ్‌లో ఉన్న భూసేకరణ ప్రక్రియలను త్వరితగతిన పూర్తి చేసి చట్టబద్ధ ప్రయోజనాలతో కూడిన పరిహార ఆవార్డులు రైతులకు ఏలాంటి ఆలస్యం లేకుండా సకాలంలో చెల్లించాలని అధికారులను ఆదేశించారు. నిమ్జ్ పేజ్ 1 లో బర్దిపూర్, యెల్లోయి గ్రామాల రైతులకు తక్షణ ప్రయోజనవ కలిగేలా చూడాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ మాదురి నిమ్జ్ ప్రత్యేక అధికారి విశాలాక్షి టీజీఐఐసి జోనల్ మేనేజర్ రతన్ రాథోడ్, సంగారెడ్డి జహీరాబాద్ ఆర్డీఓ లు రాజేందర్, దేవుజా, తో పాటు సంబందిత అదికారులు పాల్గొన్నారు.

# హత్నూర సీనియర్ జర్నలిస్ట్ బక్క రవి జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/ హత్నూర :** హత్నూర మండలం కాసాల గ్రామానికి చెందిన సీనియర్ విలేకరి బక్క రవి జన్మదిన వేడుకలు సోమవారం హత్నూర ప్రెస్ క్లబ్ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జన్మదినాన్ని పురస్కరించుకొని కేకు కట్ చేసి శాలువాతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రవి మాట్లాడుతూ నా పుట్టిన రోజు సందర్బంగా నాకు ప్రత్యేక్షంగా పరోక్షంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికి పేరు పేరున హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు మిత్రులు బడం పేట రామస్వామి కొమర గొల్ల కురుమ నాగేష్, యాదవ్ వరిగుంతం శంకర్ వీరితో పాటు హత్నూర మండల కళాకారుల సంఘం అద్యక్షుడు పరమేశుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ మద్యం బాటిల్‌లో పట్టివేత



**ప్రజాపక్షం/ సంగారెడ్డి :** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ ఎక్సైజ్ పరిధిలోని చిరాగ్‌పల్లి ప్రాంతంలో ఎక్సైజ్ టీమ్‌లు చేపట్టిన తనఖీల్లో మద్యం నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ బాటీళ్లు ఎండిఎం డ్రగ్స్ పట్టుబడ్డాయి. నమోదు చేసిన మూడు కేసుల్లో 0.42 గ్రాముల ఎండిఎఏ డ్రగ్స్ మరో రెండు కేసుల్లో 13.8 లీటర్ల ఎన్‌డిపిఎల్ 8.8 లీటర్ల మద్యం బాటిళ్లను స్వాదీనం చేసుకున్నట్లు మెదక్ డిప్యూటీ కమీషనర్ హరికిషన్ తెలిపారు. ఈ కేసుల్లో కె అనురుదర్ రెడ్డి .ఐ జగదీష్, వర్మ, ఎస్ రమేష్, లను అరెస్టు చేసి జహీరాబాద్ ఎక్సైజ్ స్టేషన్‌లో పాల్గొన్నారు. ఈ తనిఖీల్లో సంగారెడ్డి డిటీఎస్ జహీరాబాద్ టీమ్‌ల పాల్గొన్నారు.

# ఇందూర్ ఇంజనీరింగ్ కళాశాలలో వర్క్‌షాప్

**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** సిద్దిపేటలోని ఇందూర్ ఇన్స్టిట్యూట్ ఇఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో సోమవారం "ఎంపరింగ్ ఇండియాస్ యూత్ ఫర్ ఎ డిజిటల్ ఫ్యూచర్ ప్రోగ్రాం పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విపి రాజు మాట్లాడుతూ "ఎంపరింగ్ ఇండియాస్ యూత్ ఫర్ ఎ డిజిటల్ ఫ్యూచర్ ప్రోగ్రాం " విద్యార్థుల కెరియర్లో ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. నాస్కం మరియు ఐబిఎం స్టిల్స్ బిల్డ్ వారి ఆధ్వర్యంలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్,క్లౌడ్ కంప్యూటర్,సైబర్ సెక్యూరిటి ఎమర్జింగ్ టెక్నాలజీ,అడ్వాన్స్డ్ ప్రోగ్రామింగ్ తదితర అప్లికేషన్స్‌ను విద్యార్థులకు నేర్పించడం జరిగిందని అన్నారు. ఈ రోజు మిస్టర్ శ్రీనివాస్‌గౌడ్ సహకారంతో "ఎంపరింగ్ ఇండియాస్ యూత్ ఫర్ ఎ డిజిటల్ ప్యూచర్ ప్రోగ్రాం " అవగాహన కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో మిట్టల్ దాస్,సతీష్‌రావు,పరుషరాములు,పిఆర్ఒ బొడ్డు రఘు తదితరులు పాల్గోన్నారు.



## బతుకు దెరువు కోసం దుబాయికి అనారోగ్యంతో మృతి

**ప్రజాపక్షం/దుబ్బాక:** దుబ్బాక మండలం రాజక్కపేట గ్రామానికి చెందిన మొగుళ్ల కిష్టయ్య(55) బతుకు దెరువు కోసం దుబాయి దేశానికి పోయాడు. అక్కడ మృత్యువు అతనిని అనారోగ్యంతో కాటేసింది. కిష్టయ్య పని చేస్తూ దుబాయిలో వారం రోజుల క్రితం మృతి చెందాడని కుటుంబ సభ్యులు తెలిపారు. దీంతో ఇంటి పెద్ద మృత్యువాత పడిన విషయాన్ని విన్న కుటుంబ సభ్యులు రోదనలతో విలపిస్తున్నారు. దీంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నా యి. వారం క్రితం మృతి చెందిన కిష్టయ్య మృతదేహాన్ని స్వగ్రామానికి రాష్ట్ర ప్రభుత్వం, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి చొరవ చూపడంతో సోమవారం కిష్టయ్య మృతదేహం స్వగ్రామంకు చేరుకుంది. అంత్యక్రియలు నిర్వహించేందుకు గ్రామస్తులు చందా వేసుకోని కార్యక్రమాన్ని నిర్వహించారు. కిష్టయ్య కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు వేడుకున్నారు.

## ఎంపిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

**ప్రజాపక్షం/జనగామ:** వరంగల్ ఎంపీ కడియం కావ్యను హన్మకొండలోని ఆమె స్వగృహంలో జనగామ జిల్లా కాంగ్రెస్ నాయకులు జాయ మల్లేష్, ప్రఖ్యాత ఒగ్గు కళాకారుడు ఒగ్గు రవిలు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభకాంక్షలు తెలిపారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం ఆమె చేపడుతున్న కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగాలని, వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధికి ఆకాంక్షించారు.

## ట్రైనింగ్‌లో చేరిన 31 మంది యువత

**ప్రజాపక్షం/ జనగామ:** జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ పత్యేక్య శ్రద్ధతో ఎల్ఎస్‌సీ సహకారంతో ఉచిత స్కిల్ ట్రైనింగ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన విషయం విధితమే. ఇందులో భాగంగా 31 యువతీ యువకులు సెలెక్ట్ అయ్యారని, హైదరాబాద్‌లోని విద్యానగర్ నేషనల్ స్కిల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌లో శిక్షణలో చేరడం జరిగిందని కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు.శిక్షణ పూర్తయిన తర్వాత పేరు పొందిన కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. సద్వినియోగం చేసుకుని యువత వారి జీవితాల్లో స్థిర పడాలని కోరారు.

## జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాలు

**ప్రజాపక్షం/జనగామ:** ద్విచక్ర వాహనదారులు ఎల్లప్పుడు హెల్మెట్ ధరించాలని ఏఎంవిఐలు మహేష్, శ్వేతలు అన్నారు. జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాలలో భాగంగా రవాణాశాఖ ఆద్వర్యంలో జిల్లా కేంద్రంలో ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ధరించడంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు వాహనం నడిపేటప్పుడు తప్పని సరిగా హెల్మెట్‌ను ధరించాలని, అతివేగం ప్రమాదకరమని తెలిపారు. రవాణాశాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కరాటేలో సత్తా చాటిన శ్రీ విద్యానికేతన్ పాఠశాల విద్యార్థులు

**ప్రజాపక్షం/బెజ్జంకి:** రాజీవ్ గాంధీ నేషనల్ ఓపెన్ కరాటే చాంపియన్షిప్‌లో మండల కేంద్రానికి చెందిన శ్రీ విద్యానికేతన్ పాఠశాల విద్యార్థులు తమ సత్తాను చాటి 9 స్వర్ణ పథకాలు,7 రజత పథకాను సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ బోనాల పద్మ,ప్రిన్స్‌పల్ నీరజలు సోమవారం తెలిపారు.ఈ నెల 4న వరంగల్ జిల్లాలోని పరకాలలో నిర్వహించిన కరా టే పోటిలో పాఠశాల నుండి 16 మంది విద్యార్థులు పాల్గోని ఆర్. రితోష్ణ,వి. సాంక్షిత్,యం. లోకేష్,ఎస్ .తనుజ్,కే. రిత్విన్,ఎం.వరుణ్‌సందేశ్,జే.సాయి హర్షిత్,జే.శ్రీవర్ధన్‌లు 9 స్వర్ణ పథకాలు సాధించగా, ఎస్.అశ్విత, ఎల్.మనీష్, ఏ.కృత్విక్ సాయి, డి.శ్రీలక్ష్మి, ఎం. విశ్వాన్ ,డి.శ్రీతన్,టి.శ్రీశాంత్‌లు 7 రజత పథకాను సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా కారటే పోటీల్లో



పాల్గోని విజయం సాధించిన విద్యార్థులను పాఠశాల సిబ్బంది,తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేసి అభినందించారు.విజయానికి కృషి చేసిన కరాటే మాస్టర్ ద్యావనపల్లి శ్రీనివాస్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఎంబిబిఎస్ విద్యార్థిని ఆత్మహత్య

**ప్రజాపక్షం/సిద్దిపేట ప్రతినిధి:** ప్రేమ పేరుతో తనని మోసం చేశాడని మనస్తాపానికి గురై ఎంబీబీఎస్ విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న సంఘటన సిద్దిపేట మెడికల్ కళాశాలలో సోమవారం చోటు చేసుకుంది.ఏసీపీ యం.రవీందర్ రెడ్డి తెలిపిన వివరాల మేరకు జోగులాంబ గద్వాల జిల్లా మనెపాడు మండలం జల్లాపురం గ్రామంలోని పేద దళిత కుటుంబానికి చెందిన లావణ్య (23) ప్రభుత్వ సాంఘీక సంక్షేమ పాఠశాలలో చదివి తదుపరి హైదరాబాద్‌లోని గౌల్‌దోడ్డిలో ఇంటర్మీడియట్ పూర్తి చేసింది.మొదటి ప్రయత్నంలోనే 2020లో సిద్దిపేట ప్రభుత్వ వైద్య కళాశాల ఆసుపత్రిలో ఎంబీబీఎస్‌లో చేరి హౌస్ సర్జన్‌గా ఇంటర్న్‌షిప్ చేస్తుంది.అదే కళాశాలలో సీనియర్ రెసిడెంట్‌గా డాక్టర్ జనరల్ మెడిసిన్ చదువుతున్న సికింద్రాబాద్ అల్వాల్‌కు చెందిన ప్రణయ్ తేజ్‌తో గత సంవత్సరం జులై నెలలో పరిచయం ఏర్పడి ప్రేమ సంబంధంగా మారింది.వివాహం చేసుకుంటానని సన్నిహితంగా మెలగి అనంతరం తమ కులాలు వేరని మేము కంసాలి కులానికి చెందిన వారమని ప్రణయ్ తేజ్ వివాహనికి నిరాకరించడంతో తీవ్ర మనస్థాపానికి గురై ఈ నెల 3న మెడికల్ కళాశాలలోని హస్టల్ రూంలో గడ్డి నివారించే పారాక్విట్ మందును సెలైన్ ఎక్కించి సూది ద్వారా ఇంజక్షన్ చేసుకోవడంతో అపాస్మరక స్థితిలో ఉండగా తన రూంమెట్స్ గుర్తించి చికిత్స నిమిత్తం సిద్దిపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు.పరిస్థితి విషమించడంతో అక్కడి నుండి హైదరాబాద్ నీమ్స్‌కు తరలించగా చికిత్స పొందుతూ ఈ నెల 4న మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.మృతురాలు అక్క శిరీష ఇచ్చిన పిర్యాధు మేరకు త్రీ టౌన్ ఇన్పెక్టర్ విద్యాసాగర్ కేసు నమోదు చేసి ఎస్ఐ వెంకటేశ్వర్లు టీమ్‌లుగా ఏర్పడి దర్యాప్తును ప్రారంభించి నిందితున్ని పట్టుకొని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఒగ్గుడోలు విన్యాస బృందం ఎంపిక

**ప్రజాపక్షం/లింగాలఘణపురం:** భారత ప్రభుత్వం ఢిల్లీ కర్త వ్యపద్, వేదికగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించే, భారత గణతంత్ర వేడుకలు తెలంగాణ రాష్ట్రం నుండి ఒగ్గుడోలు విన్యాస కళాపదర్శనకు ఎంపికయ్యారు. 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల నేపథ్యంలో, ఎస్సి జెడ్‌సిసి (South Central zone cultural centre) జనగామ జిల్లా లింగాలఘణపురం మండలం, మాణిక్యపురం గ్రామానికి చెందిన, ఒగ్గు కళాకారుడు, ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్, జాతీయా పురస్కార, గ్రహీత, డాక్టర్ ఒగ్గు రవికి ఆహ్వానం పంపారు. అనంతరం రవి మాట్లాడుతూ, ఈ వేడుకల్లో రాష్ట్ర వ్యాప్తంగా, 30 మంది కోడే ఒగ్గులతో జనవరి 8వ తేదీన ఢిల్లీకి చేరుకొని, 25వ తేదీ వరకు, ఢిల్లీ కర్త వ్యపద్



నిర్వహించి, 26వ తేదీన భారత రాష్ట్రపతి, ప్రధాని సమక్షంలో, గొప్ప ఒగ్గుడోలు ప్రదర్శన నిర్వహిస్తామని వారు తెలిపారు. అవకాశాన్ని, కల్పించినందుకు తెలంగాణ రాష్ట్ర ఒగ్గు బీర్ల సంఘం వారు హర్షం వ్యక్తం చేశారు.

## సమన్వయంతో పని చేసి లక్ష్యాలను చేరుకోవాలి

### కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

**ప్రజాపక్షం/జనగామ:** జిల్లాను ఆదర్శ జిల్లాగా నిలబెట్టేలా ప్రతి శాఖ సమన్వయంతో పని చేసి లక్ష్యాలను చేరుకోవాలని కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం నియమించిన ప్రధాన మంత్రి ధన్ ధాన్య యోజన అమలుపై సెంట్రల్ నోడల్ ఆఫీసర్ పురుషొర్థ, (ఐఏఎస్) సోమవారం అన్ని జిల్లాల కలెక్టర్‌లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో రూపొందించిన 6 సంవత్సరాల కార్యాచరణ ప్రణాళిక మండల స్థాయిలో లక్ష్యాల సాధనపై సమీక్ష జరిపారు. వ్యవసాయ అనుబంద పరిశ్రమల అభివృద్ధి, నీటి యాజమాన్యం, వ్యవసాయ రంగంలో సాంకేతికత అభివృద్ధి గురించి చర్యలు చేపట్టాలని సూచించారు.



అనంతరం కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ మాట్లాడుతూ పీఎమ్‌డీడీకేవై అమలులో జిల్లాను ఆదర్శ జిల్లాగా నిలబెట్టేలా ప్రతి శాఖ సమన్వయంతో పని చేసి లక్ష్యాలను చేరుకోవాలన్నారు. మత్స్యశాఖ, వ్యవసాయ,పశుసంవర్ధక శాఖాదికారులు పథకం అమలుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. ఈ సమావేశంలో వ్యవసాయ, ఉద్యానవన, పశుసంవర్ధక, సహకార విభాగం, భూగర్బ జలాలు, పౌర సరఫరాలు, నీటి పారుదలశాఖ అధికారులు పాల్గొన్నారు.

## శాతాపురంలో జీవాలకు నట్టల నివారణ శిబిరం

**ప్రజాపక్షం/పాలకుర్తి:** మండలంలోని శాతాపురం గ్రామంలో పశువైద్య శాఖ ఆధ్వర్యంలో గొర్రెలు, మేకలకు నట్టల నివారణ కార్యక్రమాన్ని సర్పంచ్ లోనె శ్రీనివాస్, మండల పశువైద్యాధికారి డా. అశోక్‌రెడ్డిలు ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ లోనె శ్రీనివాస్ మాట్లాడుతూ గొర్రెలు, మేకల పెంపకం దారులు సీజనల్ వ్యాధుల పంట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తున్న మందులను సద్వినియోగం చేసుకుని జీవాల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చిన్న యాకయ్య, గోపాలమిత్ర సమ్మయ్య, గ్రామ కాంగ్రెస్ అద్యక్షుడు కృష్ణమూర్తి, రైతులు కొండయ్య, శ్రీధర్, ఉపేందర్, పర్శరాములు, మల్లయ్య, కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

## విద్యావ్యవస్థను పూర్తిగా విస్మరించిన సిఎం రేవంత్‌రెడ్డి సర్కార్

### బిఆర్ఎస్‌వి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కంకనాల నవీన్‌గౌడ్



**ప్రజాపక్షం/ సిద్దిపేట :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విద్య వ్యవస్థను పూర్తిగా విస్మరించారని బిఆర్ఎస్‌వి రాష్ట్ర ఉపాధ్యక్షుడు నవీన్‌గౌడ్, శ్యామ్ యాదవ్ ఆరోపించారు. సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులు అస్వస్థతలకు గురై చనిపోతున్న ప్రభుత్వం నిమ్మకు నీరేత్తినట్లు వ్యవహరించటం శోచనీయమన్నారు. సిద్దిపేట అర్బన్ మండలం ఎల్లుపల్లి కస్తూర్బా గాంధీ పాఠశాల ఎదుట బిఆర్ఎస్‌వి నాయకులు ధర్నా నిర్వహించారు.విద్యార్థిని మృతిపై హాస్టల్‌కు వెళ్తితే ప్రిన్సిపల్ పోలీసులతో అడ్డుకోవటంతో కస్తూర్బా పాఠశాల ఎదుట ఆందోళన చేపట్టి ప్రిన్సిపల్, కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఇటివల హర్షిణీ అనే 7వ తరగతి విద్యార్థి మృతిచెందిన సంఘటనపై విద్యార్థులతో మాట్లాడి విద్యార్థిని మృతికి గల కారణాలు అడి గి తెలుసుకున్నారు. విద్యార్థిని మృతిపై సమగ్ర విచారణ జరిపించాలని బిఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. లేకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. హాస్టల్‌లో పరిశుభ్రత కరువైందన్నారు. కనీసం విద్యార్థులకు సరైన భద్రతలేదన్నారు. హస్టల్‌లో డ్యూటిలో ఉండాల్సిన ప్రైమరి వైద్యాధికారి సంఘటన జరిగిన సమయంలో అందుబాటులో లేదని, విద్యార్థిని మృతికి ప్రిన్సిపల్ నిర్లక్ష్యం కూడ కారణమని ఆరోపించారు. వరుసగా గురుకులాలు, సంక్షేమ హాస్టళల్లో తరుచుగా ఈలాంటి సంఘటనలు జరుగుతున్న ప్రభుత్వం పట్టించుకోకపోవటం దారుణమన్నారు. వీటికి నిరసనగా ఈనెల 6న బిఆర్ఎస్‌వి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. బిఆర్ఎస్‌వి నాయకులు రమేశ్, తప్పట పర్శరాములు, ప్రశాంత్, బెజ్జంకి రాజు. అనిల్‌రెడ్డి, శ్రీకాంత్, సందీప్, చింటూ, అజయ్ పాల్గొన్నారు.

## మున్సిపల్‌లో ఓటర్లు మార్పులు చేర్పులు

### 10 తేదిలోపు అర్జిలు పెట్టుకోవాలి

### అఖిల పక్ష నేతలతో సమావేశం



**ప్రజాపక్షం / హుస్నాబాద్ :** హుస్నాబాద్ పట్టణంలో పలు వార్డుల్లో ఉన్న ఓటర్లు మార్పులు చేర్పులు సవరణ కోసం ఈ నెల 9 తేదిలోగా అర్జిలు చేసుకోవచ్చని ఏమైన సూచనలు సలహాలు ఇస్తే వాటిని పరిశీలిస్తామని మున్సిపల్ కమీషనర్ మల్లికార్జుగౌడు అన్నారు. తెలంగాణ ప్రభుత్వం మున్సిపల్ ఏన్నికల నోటీఫకేషన్ ఇచ్చిన దృష్య సోమవారం హుస్నాబాద్ మున్సిపల్ కార్యాలయంలో ఓటర్లు మార్పుల చేర్పులు అఖిపక్ష నేతల సూచనలు, సలహాలు అభ్యంతరాల లాంటి వాటిపై అఖిల పక్ష నేతలతో సమావేశం ఏర్పాటు చేశారు. జిల్లా గ్రంధాలయ చైర్మెన్ కేడం లింగమూర్తి, సహకారసంఘం చైర్మెన్ బొల్లిశెట్టి శివయ్య, మాజీ ఎంపిపి బిఅర్ ఎస్ నాయకులు అకుల వెంకన్న ,అన్వర్ ,శంకర్‌రెడ్డి, లక్ష్మ న్‌నాయక్, బిజెపి బి శంకర్‌బాబు, సిపిఐ, మల్లారెడ్డి, బిఎస్ పి పచ్చిమట్ల రవిందర్ గౌడు, టిడిపి శ్రీనివాస్, నాయకులు మాజీ కౌన్సిలర్లు గాదేపాక రవిందర్, సత్యానారయణ, నాయకులు గుర్రల లింగరెడ్డి, దండి కొంరయ్య, తదితరులు పాల్గోన్నారు.

## సిద్దిపేట మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి

### చంద్రం మేస్త్రీని ఆప్యాయంగా పలకరించిన సిఎం రేవంత్‌రెడ్డి

**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** త్వరలో జరగనున్న సిద్దిపేట మున్సిపల్ ఎన్నికలలో అత్యధిక కౌన్సిలర్ సీట్లలో విజయం సాధించి మున్సిపల్‌లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారని టిపిసిసి సభ్యుడు దరిపల్లి చంద్రం తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లోని అసెంబ్లీ ఆవరణలో టిపిసిసి సభ్యుడు దరిపల్లి చంద్రం బంధువు వెంకటేశ్ ఎఐసిసి నాయకుడు రాహుల్‌గాంధీపై రాసిన "ఓట్ ఆఫ్ ది నేషన్" పుస్తకాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డి దరిపల్లి చంద్రంను ఆప్యాయంగా "చంద్రం మేస్త్రీ బాగున్నారా" అని ఆప్యాయంగా పలకరించినట్లు ఆయన తెలిపారు. అమలు చేసిన పథకాలను పార్టీ శ్రేణులు గడపగడపకు వెళ్లి ప్రజలకు వివరించాలన్నారు.

## ఇసుక ట్రాక్టర్లకు అనుమతి ఇవ్వొద్దు

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** ఇటీవల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పేరిట దేవరుప్పుల వాగు నుండి ఇసుకను ఇతర మండలాలకు ట్రాక్టర్లలో ఇసుకను తరలిస్తున్న విషయాన్ని తెలుసుకుని ఇసుక ట్రాక్టర్లను అడ్డుకుని స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్, వార్డు సభ్యులు బైఠాయించడం జరిగింది. సోమవారం వారు కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్‌ని కలిసి దేవరుప్పుల వాగు నుండి ఇతర మండలాలలకు ఇసుకను తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లకు అనుమతులు ఇవ్వొద్దని వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నర్సయ్య, రమేష్, శ్రీను, ప్రకాశ్, తదితరులు పాల్గొన్నారు.

## చెరువుల అన్యాక్రాంతం కాకుండా కాపాడుకోవాలి

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** చెరువుల అన్యాక్రాంతం కాకుండా కాపాడుకుందామని కామారెడ్డి గూడెం సర్పంచ్ చింత రవి అన్నారు. మండలంలోని కామారెడ్డిగూడెం గ్రామంలో సర్వే నెంబర్ 817 ఉన్న గుర్తుకుంట శిఖం మొత్తం విస్తీర్ణం 6 ఎకరాలు కాగా సోమవారం తహశీల్దార్‌కు సర్పంచ్ చెరువు శిఖం హద్దు ఏర్పాటుచేయాలని చేసిన విజ్ఞప్తి మేరకు తహశీల్దార్, సంబంధిత అదికారి అరుణ జ్యోతి ఆదేశాలు జారీ చేయగా కుంటను సందర్శించి సర్వే చేసి ఉండాల్సిన శిఖం హద్దు రాళ్లను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ రాళ్లను ఎవరు అతిక్రమణ చేసి శిఖం కబ్జాలు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు.ఉప సర్పంచ్ భాస్కర్, వార్డు మెంబర్స్ కొండయ్య, లక్ష్మయ్య, సతీష్, రైతులు బీర య్య, ఉప్పలయ్య, అబ్బాస్, పాషా, సోమ య్య, యాదవ రెడ్డి, దుర్గరాజు, శ్రవణ్,పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** వరంగల్ ఆర్య వైశ్య ఉన్నత పాఠశాల 1960..70 పదవ తరగతి బ్యాచ్ ల పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం రామన్నపేటలోని వేడుకల మందిరంలో జరిగింది. దశాబ్దాల కాలం తర్వాత మిత్రులంతా ఒక చోట కలుసుకొని బ్యాల స్మృతులను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ రాధ వృద్ధుల మానసిక ప్రశాంతత అనే అంశంపై ప్రసంగించారు. గురువులైన రామలింగంని, బాలరాజును సన్మానించారు. ఈ సమ్మేళనంలో విద్యార్థులు మహాబలేశ్వర్, ఆనంద్, నాగేశ్వరరావు, లింగమూర్తి, కృష్ణమూర్తి, వెంకటేశ్వర్లు, సుధాకర్, గోపాల్‌రావు, గోపీనాథ్, విశ్వేశ్వరరావు, నర్సింగం, నరసింహారావు, సుబ్రహ్మణ్యం, సంపత్, కుమారాచార్యులు, పాల్గొన్నారు.

## సర్పంచ్‌ను సన్మానించిన ఎంఈఓ

**ప్రజాపక్షం/రాయపర్తి:** రాయపర్తి మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా ఎన్నికైన గారె సహేంద్ర బిక్షపతి, ఉప సర్పంచ్ మచ్చ రమేష్ లను మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో సోమవారం మండల విద్యా శాఖ అధికారి వెన్నంపల్లి శ్రీనివాస్ శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వల్లే వినోద్ కుమార్, విద్యాశాఖ సిబ్బంది జెరిపోతుల యాకయ్య, ఐత శ్రీనివాస్, కారోబార్ మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ జిల్లా భూకొలతదారుల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** వరంగల్ జిల్లా అనుమతి పొందిన భూకొలతదారుల 2025 సంఘం ఎన్నికలు న్యాయ సలహాదారులు గోనె విజయ్‌రెడ్డి, బిల్ల పూర్ణచందర్ పర్యవేక్షణలో రంగశాయిపేటలో జరిగాయి. నూతన కార్యవర్గ అధ్యక్షుడిగా దేవునూరి రాజు, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా రంగు శివ, ఉపాధ్యక్షుడిగా జినికిరి రాజ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా గజవెల్లి ప్రదీప్, వరంగల్ విభాగం సమన్వయకర్తగా మామిడాల సాయి రామ్‌లు ఎన్నికయ్యారు. కార్యదర్శులుగా బొమ్మెర రమ, మరుపట్ల ఏకాంబరం, కోశాధికారిగా ధర్మసోత్ కిరణ్, సలహదారులుగా ఆవునూరి శివకుమార్, మహిళా విభాగం సమన్వయకర్తగా బలుగురి దీపిక, నర్సంపేట విభాగం సమన్వయకర్తగా పెంతల విష్ణు ఏకగ్రీవంగా ఎన్నికవగా, పదమూడు మండలాలకు పదమూడు మంది సమన్వయకర్తలు బాధ్యతలు స్వీకరించారు. ఎన్నిక అనంతరం దేవ



నూరి రాజు మాట్లాడుతూ త్వరలో డెబ్బె గ్రామాల్లో పునఃకొలతలు నిర్వహిస్తామని, ప్రభుత్వం తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా బాధ్యతాయుతంగా పనిచేస్తామని తెలిపారు. సభ్యులందరూ ఐక్యమత్యంతో సాగుతూ భూ కొలతదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందుల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని భరోసా ఇచ్చారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక గ్రీవెన్స్

ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించిన కమిషనర్

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక గ్రీవెన్స్ అని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్ అభిప్రాయపడ్డారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్‌హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కమిషనర్ ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు టౌన్ ప్లానింగ్ 45, ఇంజనీరింగ్ 22, రెవెన్యూ 15, హెల్త్ శానిటేషన్ 05, నీటి సరఫరా 02, హార్టికల్చర్ 01, మొత్తం 90 వచ్చాయి. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్



చంద్రశేఖర్, ఎస్ఈ సత్యనారాయణ, సిహెచ్ఓ రమేష్, డిఎఫ్ఓ శంకర్ లింగం, ఇన్‌చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్‌లు ప్రసన్నరాణి, సమ్మయ్య, టిఓ రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఛత్రపతి శివాజీ విగ్రహానికి నిప్పు పెట్టిన దుండగులను శిక్షించాలి

**ప్రజాపక్షం/రాయపర్తి:** మండలంలోని బంధనపల్లి గ్రామంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి నిప్పు పెట్టిన దుండగులను శిక్షించాలని కోరుతూ మండల కేంద్రంలోని వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై బిజెపి మండలాధ్యక్షుడు నూనె అనిల్ ఆధ్వర్యంలో సోమవారం ధర్నా రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బిజెపి కార్యవర్గ సభ్యులు లేగా రాంమోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొగలాయిల పాలనలో చిత్రహింసలకు గురైమాన ప్రాణాలను బలిదానం చేసిన హిందువులకు నేనున్నానంటూ హిందువుల పక్షాన నిలబడ్డ వ్యక్తం ఛత్రపతి శివాజీ మహారాజ్ అని అన్నారు. హిందువులు ఆరాధ్య దైవంగా భావించే ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి నిప్పు పెట్టడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. రాష్ట్రంలో 80 శాతం ఉన్న హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి నిప్పు పెట్టిన దుండగులను ఇంత వరకు శిక్షించకపోవడం సిగ్గు చేటని, వెంటనే వారికి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఏసిపి కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు కర్ర శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి నవీన్ రెడ్డి, జిల్లా నాయకులు, గద్దం నరేందర్, వద్దకొండ రవి, కనగంటి కృష్ణారెడ్డి, రావుల అనిల్, మండల ప్రధాన కార్యదర్శి మందపూరి రాజు, యువ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి పెండ్యాల గణేష్, మాజీ ప్రధాన కార్యదర్శి బూరుగు నవీన్, తొర్రూర్ రూరల్ మండలాధ్యక్షుడు గట్టు రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## గుడుంబాను అరికట్టాలని సర్పంచ్‌కు వినతి

**ప్రజాపక్షం/రాయపర్తి:** సామాన్య ప్రజలను బలితీసుకుంటున్న గుడుంబాను అరికట్టాలని కోరుతూ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ గారె సహేంద్ర బిక్షపతి, పంచాయతీ కార్యదర్శి వినోద్ కుమార్ గ్రామ యువత వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ యువకులు మాట్లాడుతూ గ్రామంలో విచ్చలవిడిగా గుడుంబా అమ్మడం వలన యువత గుడుంబాకు బానిసలవుతున్నారని అన్నారు. పేద మధ్య తరగతి కుటుంబాలు ఆర్థికంగా నష్టపోతు అనారోగ్యానికి గురై ప్రాణాలు కోల్పోవడం జరుగుతుందని, అందువలన చిన్న వయస్సులోనే భర్తలను కోల్పోయి ఎంతో మంది మహిళలు వితంతువులు అవుతున్నారని అన్నారు. ఈ గుడుంబా వలన అనేక మంది పిల్లలు తల్లిదండ్రులను కోల్పోయి అనాధలుగా మారుతున్నారని అన్నారు. గ్రామంలో పేద మధ్య తరగతి ప్రజలను బలి తీసుకుంటున్న ఈ గుడుంబా మహమ్మారిపై అధికారుల దృష్టికి తీసుకెళ్లి వెంటనే అరికట్టి పేద ప్రజల ప్రాణాలను కాపాడాలని కోరారు.

## ఎక్స్‌ప్రెస్ సేవలు ప్యాసింజర్ కన్నా దారుణం!

**ప్రజాపక్షం/నెక్కొండ:** వరంగల్ జిల్లా రైల్వే ప్రయాణికులకు మరోసారి రైల్వే అధికారుల నిర్లక్ష్యానికి బలయ్యారు. భద్రాచలం రోడ్డు మణుగూరు నుండి సికింద్రాబాద్‌కు వెళ్లే కాకతీయ ఎక్స్‌ప్రెస్ విషయంలో చోటు చేసుకున్న సంఘటన రైల్వే అధికారుల తీరున హాస్యాస్పదంగా మార్చింది. గతంలో ప్యాసింజర్ రైలుగా నడిచిన ఈ రైలుకు కేవలం పేరు మాత్రమే ఎక్స్‌ప్రెస్‌గా మార్చి ప్రయాణికుల నుండి మాత్రం ఎక్స్‌ప్రెస్ చార్జీలు వసూలు చేస్తూ, సేవల విషయంలో మాత్రం ప్యాసింజర్ కన్నా కూడా అధ్వాన్నంగా వ్యవహరిస్తున్నారు. ఇది రైల్వే శాఖ ప్రజా వ్యతిరేక ధోరణికి నిదర్శనంగా నిలుస్తోంది. వరంగల్ నుండి భద్రాచలం రోడ్డు మణుగూరు వెళ్లే రైలు చింతలపల్లి, ఏలూరు, నెక్కొండ స్టేషన్లలో మొదటి నెంబర్ ప్లాట్‌ఫారంలో ఆగుతుందని డిసెంబర్ 3 శనివారం రాత్రి రైల్వే యాప్ లలో, అధికారిక సమాచారం ద్వారా ముందస్తుగా ప్రకటించారు. అయితే, తీరా రైలు వచ్చే సరికి చింతలపల్లి, నెక్కొండ స్టేషన్లలో రెండవ నెంబర్ ప్లాట్‌ఫారానికి తీసుకువచ్చారు. దీనితో అర్ధరాత్రి సమయాల్లో ప్రయాణించిన ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

## వెనిజులాపై అమెరికా దురాక్రమణ దాడిని ఖండించాలి

**ప్రజాపక్షం/పాలకుర్తి:** వెనిజులాలలోని వివిధ ప్రదేశాలలో అమెరికా దురాక్రమణ దాడిని ప్రజాస్వామ్యవాదులు, లౌకికవాదులు, ప్రజలు ముక్తకంఠంతో ఖండించాలని సీపీఎం నాయకులు చిట్యాల సోమన్న, సోమసత్యం అన్నారు. సోమవారం మండలంలోని బమ్మెర గ్రామంలో వెనిజులాపై అమెరికా దాడిని నిరసిస్తూ సీపీఎం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమెరికా దుర్మార్గపు దాడిని ప్రజలు ప్రజాస్వామ్యవాదులు ఖండించాలన్నారు. అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడుతున్న వామపక్షనేత మధురోకు ప్రజలంతా అండగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో సోమన్న, నాగమ్మ, లక్ష్మి, అచ్చ, యాకయ్య, పిచ్చయ్య, సోమన్న, లచ్చయ్య, కుమార స్వామి, పుల్లయ్య, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఆటో యూనియన్ ఆధ్వర్యంలో సర్పంచ్‌లకు సన్మానం

**ప్రజాపక్షం/పాలకుర్తి:** శ్రీసోమేశ్వర ఆటో యూనియన్ జనగామ రూట్ ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని తొర్రూరులో, శాతాపురం సర్పంచ్‌లు లోనె శ్రీనివాస్, పసులాది యాకస్వామిలను ఘనంగా సన్మానించారు.అదేవిధంగా ఉపసర్పంచ్‌లు పసులాది చిన్న యాకయ్య, కిరణ్, వార్డు సభ్యులు అనిత నాగేష్, రజిత, జలంధర్‌లను సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షుడు గిరగాని రవి, కార్యదర్శి కసిరబోయిన నరేష్, కోశాధికారి శంకర్, నాయకులు మహేందర్, కర్ణాకర్, బాలు, భాస్కర్, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పరీక్ష కేంద్రాలలో మౌలిక వసతుల కల్పన

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**ప్రజాపక్షం/జనగామ :** నీట్ పరీక్ష కేంద్రాలలో అన్ని మౌలిక వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులకు తెలిపారు. సోమవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో నీట్ పరీక్షలు 2026 నిర్వహణపై సమన్వయ సమావేశం డీసీపీ రాజమహేంద్ర నాయక్‌తో కలిసి జిల్లా కలెక్టర్ పరీక్షల ఏర్పాట్లపై విద్యాశాఖ అధికారులకు పలు సూచనలు, సలహాలు చేశారు. మే నెలలో నీట్ పరీక్షలు ఉంటాయన్నారు. పరీక్షలు రాసే విద్యార్థులకు ఎలాంటి సమస్యలు రాకుండా పరీక్ష కేంద్రాలలో అన్ని మౌలిక వసతులు కల్పించి సజావుగా పరీక్షలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఏబీవీ ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ డా. కె శ్రీనివాస్, విద్యాశాఖ అధికారులు సత్యమూర్తి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ని కలిసిన డీసీసీ అధ్యక్షులు

**ప్రజాపక్షం/జనగామ :** జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్‌ని డీసీసీ అధ్యక్షులు లకావత్ ధన్వంతి, పీసీసీ సభ్యులు లక్ష్మి నారాయణ నాయక్ మర్యాదపూర్వకంగా కలిసి నూత న సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కేంద్రంలో ప్రభుత్వ స్థలాన్ని కెటాయించాలని కాంగ్రెస్ పార్టీ తరుపున కలెక్టర్‌ను కోరడం జరిగింది. దీనిపై కలెక్టర్ అనుకూలంగా స్పందించి సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు జారీ చేసినట్లు తెలిపారు. అనంతరం పట్టణ మున్సిపల్ పరిధిలోని పలు వార్డులలో ఓటరు జాబితాలో జరిగిన తప్పిదాలు, అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించడం, తదితర సమస్యలపై ఆమె కలెక్టర్‌కు వివరించడం జరిగింది. ప్రతి అర్హుడైన ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బుచ్చిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, రవి, నాయకులు చందర్, వేణు, సంపత్, ఇంద్ర రెడ్డి, కోట నాయక్, దుర్గేష్, ప్రవీణ్, సమ్మయ్య, ప్రవర్ధన్,పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఖానాపూర్ సర్పంచ్

**ప్రజాపక్షం/ఖానాపూర్:** బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు దొనపాటి మల్లారెడ్డి దశదినకర్మకు ఖానాపూర్ సర్పంచ్ దాసరి రమేష్, మాజీ ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావులు సోమవారం హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. నివాళులు అర్పించిన వారిలో వల్లేపు శ్రీనివాస్, బందారపు శ్రీనివాస్, వార్డు సభ్యులు గొల్లపల్లి విజయ్, కొమ్మిడి నరసయ్య, దొనపాటి దేవేందర్, నామాల రవి, ఓర్సు రవి, గంగాపురం రాజు, మానపల్లి రంగయ్య, ఆరెపు సదయ్య, తదితరులు పాల్గొన్నారు.